


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

రెండు రోజులే గడువు..
లేదంటే మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన




సోమవారం 25 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 240 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాలకు

# రంగం సిద్ధం



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
డిసెంబర్ 1నుంచి 9వ తేదీ వరకూ ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేసింది. తొమ్మిది రోజులపాటు శాఖల వారీగా జరిగే ఈ విజయోత్సవ వేడుకలను గ్రాండ్‌గా నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వరసగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజాసంక్షేమ కార్యక్రమాలకూ ఈ వేడుకల్లో ప్రాధాన్యమివ్వాలని రేవంత్ రెడ్డి 2లో



# మా ఇల్లు అక్కడ లేదు..

హైదరాబాద్: (అక్షరంన్యూస్)
నగరంలోని కృష్ణకాంత్ పార్కు ప్రాంతంలో ఉన్న తన ఇల్లు బఫర్ జోన్‌లో లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఖండించారు. బఫర్ జోన్‌లో ఉందంటూ సోషల్ మీడియాలో కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన చెప్పారు. 1980వ సంవత్సరంలో తన తండ్రి ఏపీవీ సుబ్బయ్య ఆ ఇంటిని నిర్మించారని రంగనాథ్ తెలిపారు. తన తండ్రి నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన ఆ ఇంట్లోనే తాము ఇప్పటికీ ఉంటున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. తమ నివాసం ఎటువంటి బఫర్ జోన్‌లోకి రాదని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం కృష్ణాకాంత్ పార్కుగా ఉన్న స్థలంలో సుమారు 25 సంవత్సరాల క్రితం పెద్దచెరువు ఉండేదని, చెరువు ఉన్నప్పుడే తాము నిబంధనల ప్రకారం ఇంటిని నిర్మించామని రంగనాథ్ వెల్లడించారు. కృష్ణకాంత్ పార్కు దిగువున ఉన్న వేలాది ఇళ్ల తర్వాత తన ఇల్లు ఉందని ఆయన వెల్లడించారు. తమ ఇంటిపై సామాజిక మాధ్యమాలు, పేపర్లలో వచ్చిన వార్తల్లో ఎటువంటి వాస్తవం లేదని కమిషనర్ చెప్పుకొచ్చారు. ఒకప్పటి పెద్ద చెరువునే రెండున్నర దశాబ్దాల క్రితం కృష్ణకాంత్ పార్కుగా మార్చిన విషయం అందరికీ తెలిసిందేనని ఆయన చెప్పారు. చెరువుకట్టకు దిగువున 10 మీటర్లు దాటితే కిందన ఉన్న నివాసాలు ఇరిగేషన్ నిబంధనల మేరకు బఫర్ జోన్ పరిధిలోకి రావని స్పష్టం చేశారు. అయినప్పటికీ కట్టకు దాదాపు కిలోమీటర్ దూరంలో తమ నివాసం ఉందని ఆయన చెప్పారు.

వాస్తవాలు కప్పిపుచ్చి కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పుకొచ్చారు. సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా చెరువుకట్ట మీద, కట్టను ఆనుకుని కట్ట మైసమ్మ ఆలయాలు నిర్మిస్తారనే విషయం అందరికీ తెలిసిందేనని ఆయన చెప్పారు. తాము నివాసం ఉంటున్న ఇంటికి కిలోమీటరు దూరంలో కట్ట మైసమ్మ గుడి ఉందని రంగనాథ్ చెప్పారు. ఎక్కడైనా చెరువుకట్ట ఎత్తుపై ఆధారపడి దిగువ భాగంలో 5నుంచి10 మీటర్ల వరకూ ఉన్న స్థలాన్ని బఫర్ జోన్‌గా ఇరిగేషన్ శాఖ పరిగణిస్తుందని చెప్పారు. 25 ఏళ్ల క్రితమే కృష్ణకాంత్ పార్కుగా మారిన 2లో


## హైదరాబాద్ వాసులకు

# డేంజర్ బెల్స్




హైదరాబాద్: (అక్షరంన్యూస్)
దక్షిణ భారతంలో జన జీవనానికి అత్యంత అనుకూలమైన మహానగరం ఏదైనా ఉందంటే.. అది హైదరాబాదే. ఈ విషయం అందరికి తెలిసిందే. దీంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచే కాదు.. విదేశీయులు సైతం ఈ నగరాన్ని ఆవాసంగా చేసుకున్నారు. అలాంటి హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం డేంజర్ బెల్స్ మోగే పరిస్థితి ఏర్పడింది. ఈ మహానగరంలో వాతావరణంలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆ క్రమంలో హైదరాబాద్ నగరంలో ఆదివారం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఒక్కసారిగా పడి పోయింది.

దీంతో కూకట్‌పల్లి, మూసాపేట్, బాలానగర్, నాంపల్లి, మెహదీపట్నం తదితర ప్రాంతాల్లో గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. ఈ ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇన్‌డెక్స్ 300 దాటి పోయింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీకి సరి సమానంగా గాలి కాలుష్యం నమోదవుతుంది. దీంతో పర్యావరణ వేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి చేజారక ముందే చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వానికి సూచిస్తున్నారు. మరోవైపు నగరంలోని చిన్నారులు, వయో వృద్ధులతోపాటు శ్వాస కోశ వ్యాధుల సమస్యలతో సతమతమవుతున్న వారికి ఈ నగర వాతావరణం తీవ్ర ఇబ్బందికరంగా మారిందని పర్యావరణ 2లో



# యాదాద్రిలో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట : (అక్షరంన్యూస్)
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. స్వామి వారిని దర్శించుకోడానికి ప్రముఖులు, భక్త జనం పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ధర్మ దర్శనానికి సుమారు 2 గంటల సమయం, ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోంది. దీంతో క్యూ లైన్‌లో భక్తులు వేచి ఉన్నారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి క్షేత్రం ఆదివారం భక్తజనసంద్రమైంది. కార్తీక మాసం, వారాంతపు సెలవుదినం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో క్షేత్రానికి చేరుకున్నారు. స్వామి వారి నిజాబిషేకం, అర్చన, నిత్య కళ్యాణం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రత పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వాహనాలతో పార్కింగ్ స్థలం నిండిపోగా క్షేత్రం చుట్టూ ఉన్న రింగ్‌రోడ్డులో కూడా వాహనాలను పార్కింగ్ చేశారు. కార్తీకమాసం పురస్కరించుకొని సత్యదేవుడి వ్రతాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపారాధన స్థలాల్లో భక్తులతో రద్దీ నెలకొంది. కొండపైన గర్భాలయంలో పాంచనారసింహులతోపాటు శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

కాగా, క్యూకాంప్లెక్స్‌లతోపాటు ప్రధానాలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, శివాలయం, ప్రసాద విక్రయశాల, కొండకింద వ్రత మండపం, లక్ష్మీపుష్కరిణి, అన్నదాన సత్రం, కల్యాణ కట్ట తదితర ప్రాంగణాలు భక్తులతో రద్దీగా మారాయి. ఆలయ ఉత్తర దిశలో ఫొటోలు దిగేందుకు భక్తులు పోటీపడ్డారు. అదేవిధంగా భక్తులను కొండపైకి తరలించేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు. సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొలిపిన అర్చకస్వాములు స్వయంభువులకు నిత్యపూజలు సంప్రదాయరీతిలో నిర్వహించారు. కొండపైన శివాలయంలో శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో నిర్వహించారు.

## కేంద్రంపై ఇక యుద్ధమే..
## ఆర్.కృష్ణయ్య సంచలన ప్రకటన..

హైదరాబాద్: (అక్షరంన్యూస్)
పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి వారికి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మాజీ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనగణనతోపాటు కులగణనా చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మొత్తం 18 2లో



## ఈ నెల 26న ఫార్మసిస్ట్ పోస్టులకు జాబ్ మేళా..




హైదరాబాద్: (అక్షరంన్యూస్)
ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 26న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా 2లో

## కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాలకు రంగం సిద్ధం.. పూర్తి వివరాలు ఇవే..

మొదటిపేజి తరువాయి

ఆదేశాలు జారీ చేశారు. దీంతో 26 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపనకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 7 వరకూ అన్ని గ్రామాల్లో సీఎం కప్ పోటీలు నిర్వహించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. 16 కొత్త నర్సింగ్ కాలేజీలతోపాటు 28 పారా మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.గోషామహల్‌లోని ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనానికి రేవంత్ రెడ్డి భూమిపూజ చేయనున్నారు. ఆరంఘర్ జూపార్క్ ఫ్లై ఓవర్, ఆరు ఎస్టీపీలను ముఖ్యమంత్రి ప్రారంభించేందుకూ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కేబీఆర్ పార్కు సమీపంలో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లతో ఆరు జంక్షన్లు అభివృద్ధి చేసే రూ.826 కోట్ల భారీ ప్రాజెక్టుకు సైతం ఈ వేడుకల్లో శ్రీకారం చుట్టనున్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదిక సమీపంలో దాదాపు 106 స్టాళ్లతో ఇందిరా శక్తి మహిళా బజార్ ప్రారంభించేందుకు ప్రణాళికలు రచించారు. దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల ఒక యూనిట్‌ను జాతికి అంకితం చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అలాగే రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో 237 సబ్ స్టేషన్ల ఏర్పాటుకు సైతం ప్రణాళికలు సిద్ధం చేశారు. మరోవైపు ఇప్పటికే ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరగతుల ప్రారంభం కాగా.. స్పోర్ట్ యూనివర్సిటీకి ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేయనున్నారు.

## తన ఇంటిపై వస్తున్న ఆరోపణలను ఖండించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..

మొదటిపేజి తరువాయి

పెద్దచెరువుకి, తమ నివాసానికి కిలోమీటర్ దూరం ఉందని వెల్లడించారు. తన ఇల్లు బఫర్ జోన్‌లో లేదన్న వాస్తవాన్ని ప్రజలందరూ గ్రహించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తన ఇంటికి సంబంధించిన చిత్రాలను మీడియాకు రంగనాథ్ చూపించారు.

## హైదరాబాద్ వాసులకు డేంజర్ బెల్స్

మొదటిపేజి తరువాయి

వేత్తలు ఆవేదన చెందుతున్నారు.హైదరాబాద్ మహానగరానికి గతంలో నగర శివారుల్లో పారిశ్రామిక ప్రాంతాలు ఉండేవి. కానీ నేడు అవి నగరం మధ్యలోకి వచ్చేశాయి. అంటే.. నగరంలో అవి అంతర్భాగమయ్యాయి. అలాగే మహానగరం రోజు రోజుకు విస్తరిస్తుంది. ఇక నగరంలో ప్రధాన రహదారులు మాత్రమే కాదు.. చిన్న చిన్న దారుల్లో సైతం భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. దీంతో వాయి కాలుష్యం భారీగా పెరిగిపోతుంది. ఇది ఒక్కటే కాదు.. హైదరాబాద్ మహానగరంలో వివిధ రకాల కాలుష్యాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. కానీ ఈ కాలుష్యాన్ని నియంత్రించే విషయంలో.. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని పర్యావరణ వేత్తలు విమర్శిస్తున్నారు.నగరంలో ట్రాఫిక్ వ్యవస్థ తీవ్ర అస్తవ్యస్తంగా ఉంది. గతంలో ట్రాఫిక్ పోలీసులు నగర రహదారులపై విధులు నిర్వహించే వారు. కానీ నేడు ఆ పరిస్థితి అయితే లేదు. వారు సైతం చలానాలు రాసే పనిలో నిమగ్నమై పోయారు. దీంతో ట్రాఫిక్ నియంత్రించే విధులను వారు పూర్తిగా విస్మరించారని పర్యావరణ వేత్తలు మండిపడుతున్నారు. దీంతో వాయు, శబ్ద కాలుష్యం మహానగరంలో పెచ్చురిల్లుతోందని చెబుతున్నారు.మరోవైపు గతంలో నగరంలో భారీ వృక్షాలు రహదారులకిరువైపులా ఉండేవి. నేడు నగరంలో ఆ పరిస్థితి అయితే లేదని ప్రకృతి ప్రేమికులు ఆవేదన చెందుతున్నారు. ఇంకోవైపు.. దేశ రాజధాని న్యూఢిల్లీలో కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది. దీంతో సాక్షాత్తూ సుప్రీంకోర్టు సైతం స్వయంగా ఈ అంశంలో జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అలాంటి వేళ.. హైదరాబాద్ మహానగరంలో సైతం న్యూఢిల్లీలోని వాతావరణ పరిస్థితులు నెలకొంటే భవిష్యత్తు పరిస్థితి ఎలా ఉంటుందని నగర జీవుల్లో ఓ విధమైన భయాందోళన వ్యక్తమవుతుంది.

## కేంద్రంపై ఇక యుద్ధమే.. ఆర్.కృష్ణయ్య సంచలన ప్రకటన..

మొదటిపేజి తరువాయి

డిమాండ్లతో సోమవారం “బీసీ రణభేరి” మహాసభను నిర్వహిస్తున్నట్లు ఆర్.కృష్ణయ్య సంచలన ప్రకటన చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి పాటుపడాలని ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రం అమలు చేసే బీసీ రిజర్వేషన్లను 27 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని కోరారు. బీసీ రణభేరి సభకు అఖిలపక్షాన్ని ఆహ్వానించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. అన్ని పార్టీల నేతలు రేపటి కార్యక్రమానికి వస్తున్నారని ఆర్.కృష్ణయ్య చెప్పారు.బీసీలకు 75 ఏళ్లుగా దేశంలో అన్యాయం జరుగుతోందని ఆర్.కృష్ణయ్య తెలిపారు. బీసీల డిమాండ్లు పరిష్కరించేంత వరకూ ఈ రణ భేరి గ్రామగ్రామాన కొనసాగుతూనే ఉంటుందని హెచ్చరించారు. బీసీలు ఉద్యమాల్లో పాల్గొని నాయకత్వాన్ని పెంపొందించుకొని ప్రజా ప్రతినిధులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. దేశంలో పెద్దపెద్ద కంపెనీలకు రూ.16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని, కానీ 70 కోట్ల మంది బీసీల సంక్షేమానికి కేంద్రం రూ.2 వేల కోట్లు ఇవ్వడం సమంజసమేనా? అంటూ ప్రశ్నించారు.మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 295 బీసీ కాలేజీ హాస్టళ్లు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు ప్రత్యేక భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కృష్ణయ్య డిమాండ్ చేశారు. సరైన భవనాలు లేక వసతులు కొరవై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పుకొచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు ఎలా చదువుకుంటారని ఆయన ప్రశ్నించారు. అయితే పెద్దఎత్తున చేపట్టే బీసీ రణభేరి మహాసభను విజయవంతం చేయాలని ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు.

## ఈ నెల 26న ఫార్మసిస్ట్ పోస్టులకు జాబ్ మేళా..

మొదటిపేజి తరువాయి

ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు.అపోలో ఫార్మసీ లోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డీ ఫారసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ చేసిన 18 నుండి 35 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఒక ప్రకటనలో తెలియజేసింది.రూ.14 ,800 నుండి రూ.25 వేలవరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు టి. రఘుపతి, %ఎ= (గ్రాష్ట.చీశీ%.82476 56356) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా నవంబర్ 26 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## రెండు రోజులే గడువు..

మొదటిపేజి తరువాయి

మహారాష్ట్ర: మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. మహాయుతి కూటమి అధికారానికి అవసరమైన మెజార్టీ సాధించింది. సీఎం కుర్చీ ఎవరనేదానిపై కూటమి పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన అంటూ మరో వార్త హల్‌చల్ చేస్తోంది. స్పష్టమైన మెజార్టీ మహాయుతి కూటమికి వచ్చిన తర్వాత కూడా రాష్ట్రపతి పాలన విధించడం ఏమిటనే చర్చ జరుగుతోంది. వాస్తవానికి మహారాష్ట్ర శాసనసభ పదవీకాలం నవంబర్ 26తో ముగుస్తుంది. శాసనసభ పదవీ కాలం ముగిసేలోపు కొత్త ప్రభుత్వం కొలువుదీరాల్సి ఉంటుంది. అంటే నవంబర్ 26లోపు మహాయుతి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఏర్పాటులో ఏదైనా ఆలస్యం జరిగి నవంబర్ 26లోపు సీఎం ప్రమాణ స్వీకారం జరగకపోతే అక్కడ రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉంటుంది. కొత్త ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడితే అప్పటివరకు ప్రెసిడెంట్ రూల్ కొనసాగుతుంది. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే మాత్రం మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలనకు అవకాశాలు లేవనే చెప్పుకోవాలి.నవంబర్ 25 లేదా 26వ తేదీన మహాయుతి కూటమి నుంచి ఒకరు సీఎంగా ప్రమాణం చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మరోసారి సీఎంగా ప్రమాణం చేసే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. భవిష్యత్తు రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ అధిష్టానం షిండే సీఎం అభ్యర్థిత్వానికి ఓకే చెప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీఎం ఎవరనేదానిపై బీజేపీ, షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ మధ్య చర్చలు జరుగుతున్నాయి. గతంలో వలె ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు సోమ, మంగళవారాల్లో ప్రమాణం చేయనున్నారు. అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా ఉండేందుకు అంగీకరించినప్పటికీ కీలక శాఖలు తనకు ఇవ్వాలని అడిగినట్లు తెలుస్తోంది. సీఎం పదవి శివసేనకు ఇస్తే హోంశాఖను బీజేపీ తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోసారి ఆర్థిక శాఖ మంత్రిగా పవార్ ఉండే అవకాశాలు లేకపోలేదు. హోంశాఖను అజిత్ పవార్ అడుగుతున్నప్పటికీ బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాల్సి ఉంది.

## మైనారిటి విద్యార్థులకు యూనిఫాంలు అందించండి

### గత 6 నెలలుగా యూనిఫాంల గురించి ఎదురుచూస్తున్న విద్యార్థులు మైనార్టీ జిల్లా అధ్యక్షులు :ఎండి.యాకూబ్ పాషా



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.24/ అక్షరం న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనారిటీ గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్దులకు యూనిఫాంలు తక్షణమే అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అద్యక్షులు ఎండీ యాకూబ్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో యాకూబ్ పాషా మాట్లాడుతూ....జూన్ 1న కళాశాలలు, జూన్ 12న పాఠశాలలు ప్రారంభమై నెలలు దాటినా, నేటి వరకు విద్యార్థులకు మైనారిటీ గురుకుల సంస్థ వారు యూనిఫాంలను అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది 204 మైనారిటి గురుకుల పాఠశాలలో 64,140 మంది, 204 మైనారిటీ గురుకుల కళాశాలలలో 18,993 మంది కలుపుకుని మొత్తం 83,133 మంది విధ్యార్థినీ, విధ్యార్దులు రాష్ట్ర వ్యాప్తంగా చదువు తున్నారని, వీరందరూ యూనిఫాంల కోసం గత 6 నెలలుగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని, యూనిఫాంల పంపిణీలో జాప్యం వల్ల విద్యార్దులలో తీవ్ర అసౌకర్యం, అసమానతలు ఏర్పడుతున్నాయని, విద్యార్దులలో సమానత్వం, క్రమ శిక్షణని పెంపొందించటంలో యూనిఫాంలు కీలక పాత్ర పోషిస్తాయని, అటువంటి యూనిఫాం అందకపోవటంతో విద్యార్దులలో మనోధైర్యం దెబ్బతినటమే కాకుండా, విభజన కూడా కనిపిస్తుందని, కావున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా గల మైనారిటీ గురుకులాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్దులకు యూనిఫాం లు అందించి వారిలోని వేరుబాటు తనాన్ని రూపుమాపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మైనారిటీ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ హుస్సేన్ ఖాన్, జిల్లా మైనారిటీ నాయకులు ఆసిఫ్, షకీల్, సలీమ్, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## యువతరాన్ని భాగస్వామ్యం చేసి సంస్కృతి

### మన ఇతిహాసాలపై దృష్టి సారించాలి...జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### నెల నెలా - వెన్నెల అభ్యుదయ సాంస్కృతిక కదంబ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..




**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)**

నెల- నెలా వెన్నెల లాంటి కార్యక్రమాల్లో యువతరాన్ని భాగస్వామ్యం చేసి సంస్కృతి, మన ఇతిహాసాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆదివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో నిర్వహించిన నెల నెలా - వెన్నెల అభ్యుదయ సాంస్కృతిక కదంబ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మొబైల్, టీవీలు వచ్చిన తర్వాత మన సంస్కృతి, మన ఇతిహాసాల పై దృష్టి తగ్గిపోతుందని గమనిస్తున్నామని, ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత మందిని భాగస్వామ్యం చేస్తూ నిర్వహించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఇతిహాసం తెలిసిన జనాభా అధికంగా ఉందని, దేశ ఇతి హాసాన్ని సంరక్షించే బాధ్యత కూడా మన పైన ఉంటుందని అన్నారు. నెల-నెలా వెన్నెల వంటి కార్యక్రమాలకు మనతో పాటు మన ఇంటిలోని యువతరాన్ని కూడా తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు.వరదల సమయంలో ఖమ్మం జిల్లాలో ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయం చేయాలనే దృక్పథంతో, మన ప్రజలను మనమే ఆదుకోవాలని పని చేశారని అన్నారు. ప్రజల నుంచి కొంత మేర కోపం ఎదురైనప్పటికీ ఓపికతో పని చేసి ప్రజలను ఆదుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. నా ఖమ్మం కోసం నేనులి అనే కార్యక్రమాన్ని రూపొందించి ప్రతి వినాయక మండపం వద్ద వరద సహాయంపై ప్రచారం చేస్తే 2 రోజులలో ప్రజల నుంచి 25 లక్షలు వచ్చాయని తెలిపారు. ఖమ్మం లాంటి మంచి జిల్లాలో కలెక్టర్ గా పని చేయడానికి అవకాశం దొరికినందుకు తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అనంతరం కీర్తిశేషులు నాగబత్తిని మాలతి తృతీయ వర్ధంతి సందర్భంగా పేద మహిళలకు చీరలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. నాగబత్తిని మాలతి జీవిత సాఫల్య పురస్కారాన్ని డా. వనం కృష్ణవేణికి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగబత్తిని రవి, నాగబత్తిని రాజాచైతన్య, మోటమర్రి జగన్మోహన్ రావు, అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్, వేల్పుల విజేత, డా. వనం సమ్మయ్య, కోన జనార్దన్ రావు, మోత్కూరి గోపాలరావు, నాగబత్తిని భాస్కరరావు, కట్టా కృష్ణార్జునరావు, ఈశ్వరప్రగడ రంగనాథ్, కళాభిమానులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ఎస్ఎఫ్ఐ బాధ్యత...

### రాజ్యం... మతం ఒక్కటి కాదు.. రాజ్యాంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో బీజాలు.. సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ఐ కల్పిస్తోంది.. భారత రాజ్యాంగం మతానికి కాదు... మతోన్మాదానికే వ్యతిరేకం.. భారతదేశం కార్పొరేట్ల రాజ్యమైంది.. ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు ప్రొఫెసర్ నాగేశ్వర్, వి. కృష్ణయ్య 1500 మంది వరకు హాజరు... ఆటపాటలతో ఉత్సాహంగా సాగిన సమ్మేళనం..





**ఖమ్మం /వైరా నవంబర్ 24 (అక్షరంన్యూస్)**

రాజ్యాంగ పరిరక్షణ ఎస్ఎఫ్ఐ బాధ్యత అన్ని, గాంధీజీ చెప్పినట్లు రాజ్యం.. మతం ఒక్కటి కాదని ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి, ప్రముఖ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం బీజాలు వేయాలన్నారు. భారత రాజ్యాంగం మతానికి కాదు... మతోన్మాదానికే వ్యతిరేకమని తెలిపారు. సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ఐ కల్పిస్తోందని తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్ ఏచూరి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ విజయవాడ మహాసభ ఓ నినాదం ఇచ్చింది... 'ఎస్ఎఫ్ఐ స్టూడెంట్ ఈజ్ ఏ కంప్లీట్ స్టూడెంట్' అని నమ్మితే మనం ఎక్కడున్నా ఎస్ఎఫ్ఐ విలువలతో నడుచుకునే అవకాశం లభిస్తుందన్నారు. సమాజం పట్ల స్పందించటమనేది మనకు ఎస్ఎఫ్ఐ నేర్పిందన్నారు. మరో రెండు రోజుల్లో భారత రాజ్యాంగ స్వర్ణోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఈ ఆత్మీయ సమ్మేళనం ఓ చారిత్రకతను సంతరించుకుందన్నారు. ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమానికి బీజాలు వేయాలన్నారు. రాజ్యాంగ విలువలపైన ఎందుకు ఉద్యమం జరగకూడదు అని ప్రశ్నించారు. మతాన్ని విద్వేషంగా వాడుతున్న వారితో ఏ రకంగా ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పోరాడామో... ఇప్పుడు కూడా ఆ మత విద్వేషాలకు వ్యతిరేకంగా ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అంకురార్పణ కావాలన్నారు. మత విద్వేషాలను వ్యతిరేకించే శక్తి రాజ్యాంగానికి ఉందన్నారు. భారతరాజ్యాంగం మతానికి వ్యతిరేకం కాదన్నారు. జస్టిస్ చిన్నపరెడ్డి ఒక తీర్పులో లౌకిక రాజ్యాంగం మతాతీత సమాజాన్ని కాదు... మతాతీత రాజ్యాన్ని కోరుతుందన్నారు. రాజ్యానికి మాత్రం మతం ఉండకూడదన్నారు. గాంధీ మహాత్ముడు ప్రపంచ నాగరికతలో ఎక్కడ కూడా మతం... దేశం ఒక్కటి కాదన్నారని తెలిపారు. రాజ్యాంగ పరమైన ఆలోచనలను కల్పించడానికి ఈ సమ్మేళనం దోహదపడితే ఇదీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణకు బీజాలు వేయాలనేది తన కోరికగా చెప్పారు. 'రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం... రాజ్యాంగం పిలుస్తోంది' సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ఐ ఇచ్చిందన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదాన్ని ఎస్ఎఫ్ఐ ఇచ్చిన రోజు దాని లోతు తెలియకపోవచ్చు కానీ ప్రస్తుత సమాజంలో దాని అవశ్యకత ఏంటో బోధపడుతోందన్నారు. ఎస్ఎఫ్ఐ ఉద్యమ సమయంలో భారత రాజ్యంగంలోని మౌలిక విలువలు... మతం, లౌకికతత్వంపై ఘర్షణ పడ్డామన్నారు. ఇప్పుడు ఆ ఘర్షణ విశ్వరూపం చూస్తున్నామన్నారు. మత విశ్వాసాలున్న ప్రజలందర్నీ తాము వ్యతిరేకించాల్సిన అవసరం లేదు... కానీ మతం ఆధారంగా రాజకీయ సమీకరణాలు, సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టడాన్ని, మతాన్ని జాతీయతతో ముడిపెట్టే ఆలోచనలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మన పోరాటం మతంపైన కాదు..మత ఉన్మాదం పైన అన్నారు. మత విద్వేషంపైనే జరిపే పోరాటంలో ఆఖరికి శ్రీ కృష్ణ పరమాత్మ కూడా కలిసి వస్తాడన్నారు. భగవద్గీత ఏడో అధ్యాయం 21వ శ్లోకంలో శ్రీ కృష్ణుడు 'ఎవరికి ఎవరియందు భక్తి విశ్వాసాలు కలిగి ఉన్నా... వారిలో వారియందు భక్తి విశ్వాసాలను నేనే కల్పిస్తాను.. అర్జున' అన్నారు. క్రీస్తును నమ్మేవాళ్లకు ఏసు పైన, అల్లాను విశ్వసించే వారికి అల్లాపైన విశ్వాసాన్ని కృష్ణుడే కల్పిస్తాడు... ఇక విద్వేషాలకు చోటెక్కడిదీ..? అని ప్రశ్నించారు. 'ఎవరు కరుణతో..దయతో.. నిర్మలమైన మనస్సుతో..' నన్ను సేవిస్తారో వారే నాకు అంత్యంత ప్రీతిపాత్రులని కృష్ణుడు స్పష్టంచేసినట్లుగా వివరించారు. అందుకే మత విశ్వాసాలు కలిగివున్న వారితో కాదు... మత విద్వేషాలు రెచ్చగొట్టే వారితో ఏ రకంగా ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పోరాడామో ఇప్పుడు కూడా మత విద్వేషాల ఆలోచనలకు వ్యతిరేకంగా ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అంకురార్పణ కావాలన్నారు. రాష్ట్రాల రాజకీయ ఉనికి పైన, న్యాయవ్యవస్థ స్వయం ప్రతిపత్తిపైన, భారతీయత భావనపైన దాడి జరుగుతోందన్నారు. ఆర్థిక అసమానతలు రూపుమాయాలని, గంటకు గౌతమ్ అదానీ రూ.1600 కోట్లు సంపాదిస్తున్నారని, కానీ దేశంలో కటిక పేదరికంలో మగ్గేవారు అనేక మంది ఉన్నారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణకు బీజం వేయాలనేది తన కోరికగా చెప్పుకొచ్చారు.

**భారతదేశం కార్పొరేట్ల రాజ్యం:వి. కృష్ణయ్య**

మోడీ అధికారంలోకి వచ్చాక భారతదేశం కార్పొరేట్ల రాజ్యంగా మారిందని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి వి.కృష్ణయ్య అన్నారు. ఎస్ఎఫ్ఐ అంటే ఆకాశం ఎంత ఎత్తు ఉందో అంత ఎత్తున ఆలోచించమనే భావోద్వేగం, అధ్యయనం పోరాటం నినాదం...మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని చెప్పిన సిద్ధాంతం అన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం మూడు లక్ష్యాలు ఢిల్లీలో మోడీ వచ్చాక ప్రమాదంలో పడ్డాయన్నారు. భారతరాజ్యాంగాన్ని ఎలా కాపాడుకోవాలో మనందరికీ సీతారాం ఏచూరి విప్పిచెప్పారన్నారు. మోడీ పదేళ్లలో 252 చట్టాలు చేశారని, వీటి ద్వారా దేశంలో కార్పొరేట్ కంపెనీలు మన జీడీపీలు 3.5 ట్రిలియన్ డాలర్స్, 50శాతం కార్పొరేట్ కంపెనీల వాటా అయిందన్నారు. రైతుల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులన్నింటిపై కార్పొరేట్ కంపెనీల పెత్తనమేనని తెలిపారు. ప్రజల చేతుల్లో ఉండాల్సిన స్వాతంత్ర్యం ఇప్పుడు ఎవరి చేతుల్లో ఉందని ప్రశ్నించారు. భారత స్టాక్ మార్కెట్లోని 1500 కంపెనీల్లో 50 శాతం కార్పొరేట్ వాటాగా సీతారాం ఏచూరి స్పష్టం చేశారన్నారు. ప్రజలందరీ స్వాతంత్ర్యం కార్పొరేట్ స్వాతంత్రంగా మారుతోందన్నారు.



ప్రజాస్వామ్యయుతంగా నడవాల్సిన పార్లమెంట్ పది బాడీలన్నీ మోడీ, ఆర్ఎస్ఎస్ ఏ నిర్ణయం చేస్తే ఆ ప్రకారం జరగాల్సిందేనన్నారు. రాష్ట్రాల హక్కులను కూడా హరించి వేస్తున్నారని, చివరకు పంట కాల్వల్లో పారే నీరు కూడా తమ నియంత్రణలో ఉంటుంది, దానికి కావాల్సిన డబ్బులు పంపించమని రాష్ట్రాలకు కేంద్రం అల్టిమేటం జారీ చేసిందన్నారు. దేశంలోని 11 కోట్ల హెక్టార్ల భూములను రెండేళ్లలో డిజిటలైజ్ చేయాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. రాజ్యాంగమైనా ఉంటుందా..? అంటే ఉండకూడదూ అని బీజేపీ, ఆర్ఎస్ఎస్ నిర్ణయించుకున్నాయన్నారు. పెట్టుబడిదారి మార్కెట్ కోసం ప్రపంచాన్ని అణుయుద్ధం వైపు పయనింపజేస్తున్నారన్నారు. సోషలిజం వైపుగా ఈ ప్రపంచాన్ని నడిపించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వామపక్షాలు మినహా మిగిలిన రాజకీయ పార్టీలు అవినీతి చేస్తే తప్ప నడవలేని పరిస్థితి ఉందన్నారు.

**1500 మంది హాజరు...**

ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి 1500 మంది వరకు హాజరయ్యారు. ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు, ఇప్పుడు ప్రజాప్రతినిధులుగా ఉన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, నంది అవార్డు గ్రహీత దేవేంద్ర తదితరులు ప్రసంగించారు. ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు ఆలపించిన గేయాలు, చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భారతీయతకు భాష్యం, నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన సీతారాంఏచూరి, జనవిజ్ఞాన వేదిక జీవ పరిణామం తదితర పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. దీనికి ముందు ఎస్ఎఫ్ఐ జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి మాటూరి రామచంద్రరావు సహా అసువులు బాసిన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులకు సంతాపం తెలుపుతూ తీర్మానాన్ని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి ఏజే రమేష్ ప్రవేశపెట్టారు. దీనికి ముందు ఎస్ఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ పూర్వ విద్యార్థి కొండపల్లి పావన్ ఆవిష్కరించగా... మరో విద్యార్థి ఉన్నం లక్ష్మీనారాయణ రాజ్యాంగ ప్రవేశిక పఠనం ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్ ఎం.సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ ఆత్మీయ సమ్మేళనం కన్వీనర్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, అద్దంకి విప్లవ్ కుమార్, అనురాధ, కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షవర్గంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కొనసాగింది.

# సంపాదకీయం

## చంద్రబాబు చేతికి జగన్ జుత్తు!

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇప్పుడు మహర్దశ నడుస్తున్నట్టుగా ఉంది. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తనను ముప్పుతిప్పలు పెట్టడమే కాకుండా చివరకు జైలుకు కూడా పంపిన జగన్మోహన్‌రెడ్డి జుత్తు మాత్రమే కాదు....ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇప్పుడు మహర్దశ నడుస్తున్నట్టుగా ఉంది. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తనను ముప్పుతిప్పలు పెట్టడమే కాకుండా చివరకు జైలుకు కూడా పంపిన జగన్మోహన్‌రెడ్డి జుత్తు మాత్రమే కాదు%-% ఏకంగా పీక ఇప్పుడు చంద్రబాబు చేతికి చిక్కింది. మొదటి నుంచీ డబ్బు పిచ్చి ఉన్న జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత రెచ్చిపోయారు. ఈ క్రమంలో ప్రపంచ కుబేరుడు కావాలన్న దురాశను అణువణువునా నింపుకొన్న గౌతమ్ అదానీతో చేతులు కలిపారు. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలపై 25 ఏళ్లలో దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల అదనపు భారం పడేలా అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం తెర మీదకు వచ్చింది. రెండు రోజుల క్రితం వరకు గుట్టుగా ఉన్న ఈ అతి భారీ కుంభకోణం అమెరికా చట్టాల పుణ్యమా అని వెలుగులోకి వచ్చింది. దీంతో చంద్రబాబు చేతికి పాశుపతాస్త్రం దొరికినట్టయింది. ఒకవైపు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యతతోపాటు రాజకీయ ప్రత్యర్థి జగన్‌రెడ్డిని రాజకీయంగా దెబ్బతీసే గొప్ప అవకాశం ఈ కేసు వెలుగులోకి రావడంతో చంద్రబాబుకు లభించింది. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు అక్రమ సంపాదనకు అలవాటుపడిన జగన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 'నాకేంటి?' అన్న ధోరణిలోనే వ్యవహరించారు. ఫలితంగానే ఈ కేసు జగన్ మెడకు చుట్టుకుంది. 'గతంలో నేను అధికారంలో ఉన్నానా? ఎప్పుడైనా నేను సెక్రటేరియట్‌కు వెళ్లానా?' అని ఛీంకరించిన జగన్‌రెడ్డి ఇప్పుడు కూడా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సెకీ) అనే కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంటే అవినీతికి పాల్పడ్డానని ఎలా చెప్పగలరని బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు. సెకీని అడ్డుపెట్టుకొని అదానీ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నందుకు జగన్‌రెడ్డికి 1750 కోట్ల రూపాయలు లంచంగా వచ్చినట్టు అమెరికా దర్యాప్తు సంస్థలు న్యాయస్థానానికి సమర్పించిన చార్జ్‌షీటులో పేర్కొన్నాయి. తనకు ఏ పాపం తెలియదని జగన్‌రెడ్డి బుకాయించే అవకాశం లేకుండా అమెరికా దర్యాప్తు సంస్థలు ఈ వ్యవహారంలో ఆధారాలు సేకరించాయి. అమెరికాలో ఉంటున్న గౌతమ్ అదానీ ప్రతినిధి సాగర్ అదానీ ఫోన్‌ను అమెరికా దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకొని విశ్లేషించినప్పుడు ఈ ముడుపుల బాగోతం బయటపడింది. అమెరికాలోని పెట్టుబడిదారుల నుంచి అదానీ గ్రూపు సేకరించిన వేల కోట్ల నిధుల నుంచి దాదాపు 2200 కోట్లను ముడుపుల కోసం మళ్లించారు. భారతదేశంలో ఏయే రాష్ట్రాలలో ఎవరెవరికి ఎంత మొత్తంలో లంచాలు ఇచ్చారనే వివరాలు కూడా సాగర్ అదానీ ఫోన్‌లో లభించాయి. దీంతో ఈ కేసులో తిరుగులేని ఆధారాలు లభించినట్టయింది. ఇప్పుడు ఈ సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం ఎప్పుడు ఎలా జరిగిందో చూద్దాం!

'పవర్'ఫుల్ డీల్...భవిష్యత్ అవసరాల కోసం పది వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు జగన్‌రెడ్డి ప్రభుత్వం 2021లో టెండర్లు పిలిచింది. అంతకు కొద్దిగా ముందు కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీ 12000 మెగావాట్ల సోలార్ విద్యుత్ సరఫరాకు టెండర్లు పిలవగా... యూనిట్ 2.92 రూపాయల వంతున సరఫరా చేయడానికి అదానీ గ్రీన్ ఎనర్జీ, అజూర్ పవర్ ఎనర్జీ లిమిటెడ్ టెండర్లు దాఖలు చేసి దక్కించుకున్నాయి. తాము ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీలు సరఫరా చేసే విద్యుత్‌ను ఆయా రాష్ట్రాలకు సరఫరా చేసి ఏడు శాతం కమీషన్లు తీసుకోవడం వరకే సెకీ పాత్ర పరిమితం. అంటే, ప్రైవేటు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య కేంద్ర సంస్థ అనుసంధానకర్తగా వ్యవహరిస్తుందన్న మాట! అదానీ, అజూర్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్న సెకీద్వారా యూనిట్ 2.92 రూపాయల వంతున విద్యుత్ కొనుగోలు చేయడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందుకు రాలేదు. ఇదే సమయంలో రాజస్థాన్‌లో ఉత్పత్తి అయిన సోలార్ పవర్‌ను యూనిట్‌కు 1.99 పైసలకే గుజరాత్‌కు విక్రయించారు. దీంతో భవిష్యత్తులో సోలార్ విద్యుత్ ధరలు పడిపోతాయని భావించిన గౌతమ్ అదానీ రంగప్రవేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని కలిశారు. ఆ వెంటనే సెకీ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ రాసింది. అదానీ, అజూర్ కంపెనీలతో 2.92 రూపాయలకు కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ యూనిట్ 2 రూపాయల 49 పైసలకే సరఫరా చేస్తామని సెకీ ఆఫర్ ఇచ్చింది. అంతకు ముందే అప్పటి ముఖ్యమంత్రితో అదానీ సమావేశం జరగడంతో రాష్ట్ర ప్రభుత్వం పది వేల మెగావాట్ల విద్యుత్ కోసం పిలిచిన టెండర్లను రద్దు చేసుకుంది. ఇదంతా రహస్యంగా జరిగిపోయింది. ఇప్పుడు సెకీతో ఒప్పందం కుదుర్చుకుంటే కుంభకోణం జరిగిందని ఎలా చెబుతారు? అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. గతంలో నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్(ఎన్బీసీసీ) అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ ఉండేది. పోటీ లేకుండా పనులు దక్కించుకోవాలనే కంపెనీలు ఎన్బీసీసీని కవచంగా వాడుకునేవి. పనులను ముందుగా ఎన్బీసీసీకి నామినేషన్‌పై కట్టబెట్టేవారు. ఆ తర్వాత ఎన్బీసీసీ నుంచి బ్యాక్ టు బ్యాక్ ఒప్పందం కింద డీల్ కుదుర్చుకున్న కంపెనీలు పనులు పొందేవి. చివరికి ఇదొక ప్రహసనంగా మారడంతో ఎన్బీసీసీ ఉనికిలో లేకుండా పోయింది. ఇప్పుడు సోలార్ విద్యుత్ ప్రమోషన్ పేరిట ఏర్పాటైన సెకీ కూడా ఎన్బీసీసీ బాపతే. ఇదొక కమీషన్ ఏజెంట్ పాత్ర పోషిస్తోంది. ఇప్పుడు అదానీతో కుదుర్చుకున్న ఒప్పందంలో నిబంధనల ఉల్లంఘన ఎలా జరిగిందో, రాష్ట్ర ప్రజలపై రెండు మూడు లక్షల కోట్ల రూపాయల వరకు అదనపు భారం ఎలా పడబోతున్నదో చూద్దాం!

ధరల షాకు ప్రజలకే!.. అదానీతో రహస్య అవగాహన కుదిరిన తర్వాత అప్పటికే పిలిచిన పదివేల మెగావాట్ల టెండర్లను రద్దు చేసుకున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం సెకీ ద్వారా అదానీ నుంచి 12000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అదానీ కంపెనీతో యూనిట్‌కు 2.92 రూపాయలు చెల్లించడానికి ఒప్పందం కుదుర్చుకున్న సెకీ రాష్ట్ర ప్రభుత్వానికి యూనిట్ 2.49 రూపాయలకే సరఫరా చేయడానికి ఆఫర్ ఇవ్వడం గమనార్హం. మొత్తానికి యూనిట్‌కు 2.49 రూపాయల వంతున చెల్లించే విధంగా రూపొందించిన ప్రతిపాదనలను జగన్ మంత్రి మండలి ఆమోదించింది. ఆ సమయంలోనే కేంద్రంతోపాటు వివిధ రాష్ట్రాలు కుదుర్చుకున్న సౌర, పవన విద్యుత్ ఒప్పందాల ధర రెండు రూపాయల 30 పైసల నుంచి రెండు రూపాయల 40 పైసల వరకు ఉండింది. అయినా పెద్ద తేడా లేదు కదా అని సరిపెట్టుకుందాం! మంత్రివర్గం ఆమోదించిన ధర ఒకటి కాగా సెకీ ద్వారా అదానీ కంపెనీకి చెల్లించాల్సిన ధర మరో విధంగా పీపీఏ కుదుర్చుకున్నారు. ఇందుకు మంత్రిమండలి ఆమోదం లేదు. మంత్రి మండలి ఆమోదించిన దానికి భిన్నంగా అంతర్ రాష్ట్ర పంపిణీ చార్జీలు, అంతర్ రాష్ట్ర నష్టాల రూపంలో అదనపు చార్జీలు చెల్లించడానికి పీపీఏలు కుదుర్చుకున్నారు. ముందుగా 7000 మెగావాట్లకు అదానీతో పీపీఏ కుదుర్చుకున్నారు. అంతర్ రాష్ట్ర పంపిణీ చార్జీల రూపంలో ఒక యూనిట్‌కు రెండు రూపాయల 21 పైసలు చెల్లించడానికి పీపీఏ కుదుర్చుకున్నారు. దీంతో యూనిట్‌కు ధర 4 రూపాయల 70 పైసలు అయింది. ఈ కారణంగా రాష్ట్ర ప్రజలపై సాలీనా రూ.3750 కోట్ల అదనపు భారం పడుతుంది. 25 ఏళ్లకు గాను ఈ భారం రూ.లక్షా 56 వేల 151 కోట్లకు చేరుతుంది. ఇది కాకుండా అంతర్ రాష్ట్ర పంపిణీ నష్టాలు, జీఎస్టీ పెరుగుదల, సోలార్ ప్యానల్స్ ధర పెంపు రూపంలో ఒక్క యూనిట్‌కు 43 పైసలు అదనంగా చెల్లించడానికి ఒప్పందం చేసుకున్నారు. ఈ కారణంగా సాలీనా మరో 870 కోట్ల రూపాయలు అదనంగా చెల్లించవలసి వస్తుంది. ఫలితంగా అదానీ కంపెనీ నుంచి కొనుగోలు చేసే ధర ఒక్క యూనిట్‌కు 5 రూపాయల 13 పైసలకు చేరుతుంది. ఇంతకంటే ద్రోహం, దారుణం ఉంటుందా? 'అబ్బే... కుంభకోణమే జరగలేదు' అని ఎలా చెప్పగలరు? ఈ టెండర్లలో పాల్గొన్న సంస్థలు ఒక యూనిట్ 2 రూపాయల 49 పైసలకే సరఫరా చేయడానికి ముందుకు వచ్చాయి. అయినా వాటిని కాదని టెండర్లను రద్దు చేసి మరీ సెకీని ముందు పెట్టి అదానీ కంపెనీ నుంచి కొనుగోలు చేయడానికి జగన్‌రెడ్డి ప్రభుత్వం సిద్ధపడింది.

# కుల భోజనాలు కాదు - జన భోజనాలు.. టిపిఎస్

### తెలంగాణ ఉద్యమకారుల సంఘంవారి ఆత్మీయ సమ్మేళనం..



ఖమ్మం/ వైరా నవంబర్ 24 (అక్షరంన్యూస్)

ఆధునిక సమాజంలో కుల అంతరాలు ఉండటం కులాల పేరుతో వనభోజనాలు ఏర్పరచుకోవటం సమాజానికి ప్రజల ఐక్యతకి ప్రమాదకరమని తెలంగాణ ఉద్యమకారుల సంఘం టి యుఎస్ నాయకులు అన్నారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాలంలో కులాల పేరుతో భోజనాలు ఏర్పాటు చేయటం సమాజానికి ముప్పన్నారు. కుల భోజనాలు కాదు జన భోజనాలు జరగాలని పేర్కొన్నారు.వైరా ప్రాజెక్టు వద్ద గుట్టల మీద ఉన్న పర్యాటక భవనంలో ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జన భోజనాలు నిర్వహించారు అనంతరం సంఘం అధ్యక్షులు ఎస్.కె పాషా అధ్యక్షతన సభ నిర్వహించారు ఈ సభలో ప్రధాన కార్యదర్శి గౌరవరపు జగదీష్ (డేవిడ్ రాజు) ప్రారంభ ఉపన్యాసం చేశారు వివిధ పార్టీల నాయకులు పుర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ఉద్యమించి స్వరాష్ట్రాని సాధించిన ఉద్యమకారులు సంఘంగా ఏర్పడి తమ సమస్యల పరిష్కారం కోసమే కాకుండా కుల భోజనాలు కాదు జన భోజనాలు చేయాలంటూ సాంఘిక బాధ్యతగా కార్యక్రమాలు నిర్వహించటం చాలా గొప్ప విషయమని అన్నారు అనాగరిక సమాజంలో ఏర్పరచుకున్న కులాల రుగ్మత నేటి ఆధునిక సమాజంలో కూడా కులాల పేరుతో విడిపోయి వనభోజనాలు ఏర్పాటు చేయటం సమాజానికి నష్టమని అన్నారు. ఉద్యమకారుల సంఘం హక్కుల పరిష్కారానికి తాను కూడా కలిసి పోరాడుతానని చెప్పారు మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వానికి వివరిస్తానని చెప్పారు సంఘ నాయకులను మంత్రుల దగ్గరికి తీసుకెళ్లి న్యాయమైన కోరికల పరిష్కారానికి ప్రయత్నిస్తానని అన్నారు. టిపిసిపి కార్యదర్శి కట్ల రంగారావు, సిపిఐ డివిజన్ కార్యదర్శి ఎర్రబాబు, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ కాప మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో కులాల అంతరాలు పోవాలని సమ సమాజం రావాలని ప్రతి కులాన్ని గౌరవిస్తూ సమాజంలో ఐక్యతను పెంపొందించుకోవాలని పేర్కొన్నారుటి యు ఎస్ డిమాండ్ల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ లగడపాటి ప్రభాకర్ సంఘ గౌరవ అధ్యక్షులు యామల గోపాలరావు,పూర్ణ కంటి రామారావు, ప్రచార కార్యదర్శి ఎస్ కె లాల్ మియా వర్ధ బోయిన బాబు, లైన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ శ్యామ్ బాబు నాయకులు ఓర్సు శ్రీనివాసరావు, నూకల ప్రసాద్ సయ్యద్ అతావుల్లా, నల్లగట్ల బాబు, మనుబోలు వెంకటకృష్ణ, గిద్దగిరి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు భుఖ్య బిటు నాయక్ కన్నెగంటి నగేష్, కన్నెగంటి హుస్సేన్, పెద్దప్రోలు లక్ష్మయ్య కొండలు ప్రశాంత్ సైదుబాబు కన్నెగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఖమ్మం రూరల్ ఇన్స్పెక్టర్ రాజు ..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

రోడ్డు ప్రమాదంలో హెూంగార్డుకి తీవ్రగాయాలు సమాచారం తెలుసుకున్న రూరల్ సీఐ రాజు వెంటనే ఆసుపత్రి కి వెళ్లి 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ముదిగొండ నుంచి బైక్పై విధులకు వెళ్తున్న హెూంగార్డు బాణాల రామచారిని లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో ఆయన కాలు నుజ్జునుజ్జుగా అయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఖమ్మం భవాని ఆర్థోపెటిక్ ఆసుపత్రికి తరలించారు. వారి చికిత్స నిమిత్తం రూరల్ సిఐ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబరు 24:**

రోడ్డు ప్రమాదంతో మృతి చెందిన మండలంలోని గబ్బెట గ్రామానికి చెందిన రంగు రాంబాబు మృత దేహానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు ఆదివారం పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంబాబు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు కార్యక్రమంలో లోనే శ్రావణ్ కు మార్, రంగు అంజయ్య, రంజాన్, కిరణ్, శ్రీనివాస్, భరత్, కమలాకర్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు సంఘటితం గా ముందుకు సాగాలి.. ఆర్జేసి కృష్ణ



ఖమ్మం/తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

మున్నూరు కాపులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితం గా ముందుకు సాగాలని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ సూచించారు. ఆదివారం మధిర మున్నూరు కాపు కులస్థుల వన సమారాధన కార్యక్రమం లో మాజీ ఎం.ఎల్.ఏ.సామినేని ఉదయభాను,కృష్ణ అతిదులు గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు.సామాజికంగా ఎదిగేందుకు రాజకీయంగా రాణించాలని సూచించారు. దీనికోసం రానున్న పంచాయతీ ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థుల ను గెలిపించు కోవాలని పేర్కొన్నారు. సమస్యలతో వచ్చే కులస్తుల కు అండగా నిలవాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు.కులబాందవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. అనంతరం కృష్ణ ను ఘనం గా సన్మానించారు.

## ఘనంగా విశ్వబ్రాహ్మణ సంఘం వన సమారాధన...

**ఆటల,పాటల తో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు, పిల్లలు...**



ఖమ్మం/తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

ఘనంగా తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహచారీ ఆధ్వర్యంలో తల్లాడ పూర్వీ వీధుల్లో విశ్వకర్మ సోదరులు ర్యాలీ నిర్వహించి అనంతరం వెంకటగిరి అడ్డు రోడ్ లో గల గుంటుపల్లి భీమయ్య మామిడి తోటలో వీర బ్రహ్మేంద్రస్వామి కి ముఖ్య అతిథి సోమశేఖర్ శర్మ,తిపర్తి శివ యక్రమాలు నిర్వహించి అనంతరం విశ్వకర్మ జెండా ఆవిష్కరణ జరిపి ఘనంగా వన సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. వన సమారాధన కార్యక్రమాలో చిన్నారులు ,మహిళాలు,కమిటీ సభ్యులు ఉత్సాహంగా ఆటలు,పాటలు,గేమ్స్ లు మరియు డాన్సులు, మిమిక్రీలు లతో ఉత్సాహంగా వన సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు అధ్యక్షులు రుద్రాక్ష నరసింహచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ, కృష్ణ,ఉపాధ్యక్షులు ఇందోజు రవి,తాటికొండ మనుబ్రహ్మాచారి, కోశాధికారి గంటల వెంకటాచారి, జాయింట్ సెక్రెటరీ సంబోజు పరిపూర్ణాచారి,గౌరవ అధ్యక్షులు రుద్రాక్ష బ్రహ్మం ,వ్యవస్థాపక అధ్యక్షులు బాజోజు శేషభూషణాచారి గౌరవ సలహాదారులు ఇందోజు బ్రహ్మయ్య, బండారు బ్రహ్మాచారి,ఉల్లి శ్రీనివాసరావు ,మహిళ సంయుక్త కార్యదర్శి తాటికొండ పద్మావతి, కత్రోజు సునీత ఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మన చిన్న బాబుకి నివాళులర్పించిన సిపిఐ నాయకులు..

ఖమ్మం/వైరా నవంబర్ 24 (అక్షరంన్యూస్)



వైరాలో కొమ్మన చినబాబు చనిపోయిన విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు యర్ర బాబు ,హేమల గోపాలరావు, మిట్టపల్లి రాఘవరావు తోపాటు పలువురు అక్కడికి వారి ఇంటికి వెళ్లి కొమ్మన బాబు భౌతిక గాయం వద్ద పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం కొమ్మన బాబు కుటుంబ సభ్యులను వారు ఓదార్చారు.

## ప్రార్ధన మందిరాల నిర్మాణానికి మంత్రి పొంగులేటి వితరణ..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలోని పలు ప్రార్ధన మందిరాల నిర్మాణానికి ఆదివారం విరాళాలు అందజేశారు. భైరవునిపల్లి గ్రామంలో కాటమయ్య దేవాలయానికి రూ. రెండు లక్షలు, బంగారు మైసమ్మ దేవాలయానికి రూ.50వేలు, గువ్వలగూడెం గ్రామంలోని గంగమ్మ తల్లి దేవాలయానికి రూ. 50వేలు, మసీదు నిర్మాణానికి రూ. 50వేలను అందించారు. అదేవిధంగా నేలకొండపల్లి గ్రామంలోని కాటమయ్య ఆలయానికి రూ. లక్ష, మంగాపురం తండా సేవాలాల్ గుడికి రూ. లక్షను అందజేశారు. ఈ మొత్తాన్ని మంత్రి పొంగులేటి తన క్యాంపు కార్యాలయంలో ఆయా ప్రార్ధన మందిరాల కమిటీ బాధ్యులకు, నాయకులకు ఇచ్చారు.

## రాఘవరావు కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ...



ఖమ్మం/తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) కొమరగిరి రాఘవరావు తండ్రి కొమరగిరి రంగారావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# మీ సహకారంతోనే ఉన్నతస్థాయికి...

## కుమ్మరుల వనమహోత్సవంలో మంత్రి పొంగులేటి



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ప్రజలందరీ సహకరంతోనే తాను ఉన్నతస్థాయికి ఎదుగుతున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని బల్లేపల్లి మూడవ డివిజన్లోని మలీదు జగన్ వారి మామిడితోటలో శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనమహోరీత్సాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజల ఆశీస్సులు, దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అన్ని వర్గాల లాగానే కుమ్మర కులస్తులు కూడా ఏకతాటిపై నిలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కుమ్మరుల న్యాయపరమైన సమస్యలన్నింటినీ పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ రఘురాం రెడ్డి కూడా మంత్రి వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు సిలువేరు జనార్ధన్, నాయకులు కోరంపల్లి శ్రీనివాస రావు, చలిగంటి బిక్షమయ్య, దరిపల్లి వీరబాబు, చలిగంటి శ్రీనివాసరావు, మల్లాల రాధాకృష్ణ, ఖమ్మంపాటి రమేష్, దునుకు వేలాద్రి, తిగుళ్ళ వెంకటరమణ, రాజు, సరవయ్య, మహేష్, చందు, హరీష్, శంకర్, వెంకటేశ్వర్లు, వీరబాబు, శ్రీకాంత్, శ్రీనివాసరావు, వెంకటరమణ, వెంకట నారాయణ, వెంకటేశ్వరరావు, బుచ్చి రాములు, చంటి, వెంకటేశ్వర్లు, వీరా శేఖర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటాం...

## రెడ్డి సంఘం వన సమారాధనలో రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

మధిర: ప్రజలందరికీ ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటామని.. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. మధిర తునికపాడు వద్ద మామిడి తోటలో ఆదివారం నిర్వహించిన రెడ్డి సంఘం వారి వనభోజనాలకు వీరు హాజరై.. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి వన సమారాధనలతో అందరిలో ఐక్యత పెరుగుతుందని, ఆరోగ్యకర వాతావరణ%శీ% నెలకొంటుందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా.. కాంగ్రెస్ పాలన సాగుతోందని.. అందరికీ అండగా ఉంటామని అభయమిచ్చారు. డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి.. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మధిర లోని కాంగ్రెస్ జిల్లా నేత డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి వెళ్లారు. అక్కడ తేనీటి విందు స్వీకరించి.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, రెడ్డి సంఘం బాధ్యులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, శీలం వెంకటరెడ్డి, బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి, నాయకులు అనంతరెడ్డి, ఉమ్మినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి బాల్య స్నేహితుల చేయూత




జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) నవంబరు 24

మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన గంపల పరశరాములు కుటుంబానికి అతని బాల్య స్నేహితులు ఆదివారం రూ.40 వేల ఆర్థిక సాయం అందించి చేయూతగా నిలిచారు. 1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పరుశరాములు స్నేహితులు అతని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించి భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా కల్పించి స్నేహానికన్న మిన్న ఏది లేదని. చాటి చెప్పారు. కార్య క్రమంలో మడికంటి మధు. రేగుల స్వామిరెడ్డి, ఇమ్మడిశెట్టి రఘు, లక్ష్మణ్, కదారి శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వన సమారాధనలతో ఐక్యత..

## ఆర్యవైశ్య, కుమ్మర ఆత్మీయ భోజన వేడుకల్లో ఎంపీ రఘురాంరెడ్డి

## చెరుకూరి తోటలో మంత్రి పొంగులేటితో కలిసి హాజరు..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ప్రతి ఏడాది కార్తీక మాసంలో నిర్వహించే ఆత్మీయ వనభోజనాలతో అందరిలో ఐక్యత పె%శీ%పొందుతుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో నిర్వహించిన ఆర్యవైశ్య వనసమారాధనకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి హాజరై.. అందరినీ ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ..నిత్యం ఉరుకులు.. పరుగుల జీవితంలో ఇలా అందరూ ఒకచోటికి చేరడం ఎంతో ఆనందాన్ని నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పులిపాటి ప్రసాద్, చిన్ని కృష్ణారావు, గుమ్మడవెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అనంతరెడ్డి, స్ఫూర్తి ఓ రాధాకృష్ణ, ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ బాయ్, రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.బల్లేపల్లి లో కుమ్మర వనభోజనాలకు హాజరు..నగరంలోని బల్లేపల్లిలో మలీదు జగన్ మామిడి తోటలో నిర్వహించిన కుమ్మర వన భోజనాలకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురా%శీ%రెడ్డి హాజరయ్యారు. సంఘానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని అభయమించ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పద్మశ్రీ వనజీవి రామయ్య, నాయకులు స్ఫూర్తి ఓ రాధాకృష్ణ, మొగిలిచర్ల సైదులు, జనార్ధన్ పాల్గొన్నారు.

# బూడకపు అనుమతులకు సమాధానం చెప్పాలి

మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 24.




మానుకోట పురపాలక సంఘ అభివృద్ధి కోసం తాము గతంలో పురపాలక సంఘ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రమారావు ఉన్నప్పుడు ఇచ్చిన బూటకపు అనుపతులకు సమాధానం చెప్పారని పురపాలక సంఘ సిపిఐ పార్టీ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానుకోటకు రానున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చట్టబద్ధ అనుమతితో మానుకోటకు విష్ చేస్తున్నాడని,, గతంలో అధికారంలో ఉన్న నాటి అధికారపక్ష పురపాలక మంత్రి కేటీఆర్ మున్సిపాలిటీకి మీరు ఇచ్చిన చట్టబద్ధ ప్రభుత్వ జీవోలు 34 367 రూపాయలు 52 కోట్ల పై సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మీరు ఆవిష్కరించిన పైలాన్ డబ్బులు రాక మానుకోట ప్రజలను వెక్కిరిస్తున్నదని అక్కడే మీరు ధర్నా చేయబోతున్నారు కదా దానిని చూసి అయినా మానుకోట ప్రజలకు సమాధానం చెప్పాలని సూటిగా ప్రశ్నించారు, లగచర్ల లో జరిగిన ఘటన పై ఇక్కడ మాట్లాడడానికి వస్తున్నావు, మరి మీరు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన ఘటనలు మీరిచ్చిన బూటకపు జీవోలు సమాధానం కూడా చెప్పాలన్నారు. మానుకోట ప్రాంతంలో మెడికల్ కాలేజీ కట్టిన సందర్భంగా గిరిజనుల భూములు అక్రమంగా లాక్కొని వారి మీద దాడులు చేయించి అక్రమంగా మహిళలను చూడకుండా జైలుకు పంపించిన రోజు మాట్లాడలేదేమి అన్నారు. ఇదే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఒక దళిత చెందా లింగయ్య దగ్గర అక్రమంగా గుంజుకొని జిల్లా పార్టీ కార్యాలయం నిర్మించలేదా అన్నారు అప్పుడు గిరిజనులు దళితులు మీకు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు ఇప్పుడు గిరిజల్లా కోసం దళితుల కోసం మీరు మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉన్నదని అన్నారు, మానుకోట మున్సిపాలిటీకి 52 కోట్లు ఉత్తుత్తి జీవోలు ఇచ్చి వార్డుకు 50 లక్షల రూపాయలు వస్తాయని మానుకోట మున్సిపాలిటీకి 50 కోట్లు వస్తాయని ఎదురుచూసిన ప్రజలందరూ కి ఏమి సమాధానం చెప్తారు అని ప్రజలు వేచి చూస్తున్నారని అన్నారు, గత బిఆర్ఎస్ హయాంలో వేలాదిమంది మానుకోటలో గిరిజనుల భూములు దళితుల భూములు బీసీల భూములు మైనార్టీల భూములు నాటి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అక్రమంగా లాక్కున్నారని అప్పుడు మీరు ఏం చేశారని అడిగారు కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్న స్పందించని మీరు ఇప్పుడు గిరిజన దళిత బీసీల గురించి మాట్లాడడం అంటే విడ్డూరంగా ఉందని అన్నారు ముఖ్యంగా 10 ఏళ్ల మీ హయాంలో మానుకోట మున్సిపాలిటీకి ఒరిగిందేమీ లేదు అని అన్నారు కానీ మీరు మీ తండ్రి వస్తున్నారని మానుకోటకు ఎన్నో కోట్ల నిధులు ఇస్తారని మానుకోట మున్సిపాలిటీ ప్రజలు కట్టిన పన్నుల జనరల్ ఫండ్ డబ్బులు ఒక కోటి 50 లక్షలు మీ రాక కోసం మీరు ఆవిష్కరించిన పైలాన్ కు ఖర్చు అయినాయి అన్నారు వాటికి కూడా మీరు సమాధానం చెప్పాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఈ సమావేశంలో పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ మాలోతు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# జన సంద్రంగా పద్మశాలి సంక్షేమ సంఘం కార్తీక వనమహోత్సవం...






భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 24 (అక్షరంన్యూస్)

ఆదివారం "పద్మశాలి సంక్షేమ సంఘం" పాల్వంచ ఆధ్వర్యంలో,, ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీ పాల్వంచ లో "కార్తీక మాస వనమహోత్సవము" అంగ-రంగ వైభవంగా జరిగింది.ఈ వనమహోత్సవంలో పాల్వంచ మండల పద్మశాలీ కులస్థులు వారి,,వారి కుటుంబ సభ్యులతో,,ఆట-పాట లతో ఉత్సాహంగా,, ఆనందం గా సుమారు 2000 వేల మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో,,పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పద్మశాలి మహిళ కమిటీ వారు నిర్వహించారు. అలాగే ప్రతీసారీ కూడా వివాహ పరిచయ వేదిక నిర్వహించారు.విద్యా పరంగా ఉన్నతంగా ఉండి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులకు 3 సైకిల్స్ 10 రీడింగ్ రైటింగ్ టేబుల్స్ ను స్కాలర్షిప్ గా బహుకరించడం జరిగింది.తదనంతరం సంఘ కార్యక్రమాలకు ఆర్థికంగా సహకరించిన దాతలకు ఈ నెలలో ఇంజనీరింగ్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఎంప్లాయిస్ ని సంఘ కార్యక్రమాలలో సేవ చేసిన కమిటీ సభ్యులకు సన్మానం చేశారు.వనమహోత్సవంలో జరిగిన ఆటలలో విజయం సాధించిన విజేతలకు బహుమతులు బహుకరించారు.ప్రతీ వనమహోత్సవంలోఈ సారి కూడా "లక్కీ డిప్" ద్వారా "స్టార్ మహిళ" ఎన్నుకొని బహుమతిని అందించటం జరిగింది.ఈ సందర్భంగా,,సంఘ అధ్యక్షుడు ఆడేపు రమాకాంత్ మాట్లాడుతూ,,,తరతరాల నుండి వస్తున్న ఈ ఆచారాలను కాపాడటం మన భాధ్యత అని ఇటువంటి సామాజిక కార్యక్రమాల వలన కుల భాంధవులలో ఐక్యత ఏర్పడుతుంది అన్నారు.అలాగే ప్రస్తుత సమాజంలో ఉన్న వృత్తి పరమైన ఒత్తిడులను తరిమి కొడుతుంది అన్నారు.సంఘం కార్యదర్శి దోమల కిషోర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన పరిసర పరిచయం వలన బలమైన కుటుంబ వ్యవస్థ తయారు అవుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎర్రకుంట సాంబశివరావు , దోమల ప్రవీణ్,, గుండు రవి కుమార్,, దానం నరసింహ రావు ,,చెన్నూరి నరసింహ , గుగ్గిళ్ల రామ్ మూర్తి, మనుపురి ప్రభాకర్, రావు,,పాసి కంటి రాము,,గుండు శ్యామ్,,ఆడేపు నాగరాజు,,భోగి వెంకటేశ్వర్లు,,తాటి శంకర్,,కొండి కిరణ్,,,రెబ్బా అయ్యన్న,,, చల్లంగా గోపాలం , నోరు ఉప్పలయ్య పెగడ శంకర్ బాబు , మరియు మహిళా కమిటీ సభ్యులు మనుపురి పద్మజ , ఆడెపు మాధవి , దోమల సుజాత, ఆడెపు భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల ప్రక్రియను వేగవంతం చేస్తాం..


## మంత్రులు పొంగులేటి,తుమ్మల హామి..స్థంభాద్రి జర్నలిస్ట్ సోసైటికి మంత్రుల అభినందనలు.



ఖమ్మం /తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలను అందించే ప్రక్రియను వేగవంతం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,గ్రహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులు స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్ట్ యూనియన్లు టియుడబ్ల్యూజె (ఐజెయు), టియుడబ్ల్యూజె (టి జె ఎఫ్), టిడబ్ల్యూజెఎఫ్ (ఫేడరేషన్) ఆధ్వర్యంలో స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటి నూతన పాలకవర్గ సభ్యులు ఆదివారం ఇద్దరు మంత్రులను కలిసింది.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడ్తూ అర్హులైనజర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలను వీలైనంత తొందరగా ఇళ్ళ స్థలాలను అందించాలనే క్రతనిశ్చయంతో ఉందన్నారు. ఖమ్మం లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైనజర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలను అందించాలనే సానుకూల ద్రక్పథంతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. ఖమ్మంలో సోసైటి ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్థ స్థలాలు దక్కే విధంగా మూడు యూనియన్లు సమిష్టిగా క్రషి చేయాలని ఈ సందర్భంగా మంత్రులు సూచించారు.ప్రభుత్వం తరుపున ఏలాంటి ఇబ్బందులు ఉన్నతమ ద్రష్టికి తీసుకోస్తే వెంటనే పరిష్కరిస్తామని ఇద్దరు మంత్రులు హామి ఇచ్చారు.జర్నలిస్టుల బ్రంధం కలిసిన వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల వెనువెంటనే ఖమ్మం జిల్లాకలెక్టర్ కు ఫోన్ చేసి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలని అదేశించారు.మరో మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించారు. సోసైటికి అదనంగా కేటాయించాల్సిన 8 ఎకరాల స్థలం సమస్యను కూడా వీలైనంత తొందరగా పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.మరోసారి యూనియన్ ,సోసైటి ముఖ్యులతో భేటి అవుతానని హామిఇచ్చారు ఈ సందర్భంగా ఇద్దరు మంత్రులు జర్నలిస్ట్ సోసైటి కొత్త పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె రాంనారాయణ,జిల్లా శాఖ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,టియుడబ్ల్యూజె (టిజెఎఫ్)జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యుడు రాము తోపాటు స్థంభాద్రి హౌజింగ్ సోసైటీ అధ్యక్షులు కనకం సైదులు,కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు,ఉపాధ్యక్షులు మైసపాపారావు,డైరెక్టర్లు పివి సత్యనారాయణ,బత్తిని వాసు,అలస్యం అప్పారావు ,కో అప్షన్ మెంబర్ ప్రశాంత్ రెడ్డి,సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకట్రావు(ఆంధ్రజ్యోతి), లింగయ్య(ఈనాడు), పొన్నం శ్రీధర్(ది హిందూ),మామిడాల భూపాల్ రావు(ఎన్ టివి) ,మహేందర్(సాక్షిటివి),టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు, నాయకులు మైనోద్దిన్, జనార్ధనాచారి,నామ పురుషోత్తం,సత్యనారాయణ,ఏలూరి వేణు,చెరుకుపల్లి శ్రీనివాస్, కళ్యాణ్,మేడిరమేశ్,గోపాల్ రావు,అర్బన్ ప్రసాద్,శ్రీనివాస్, టియుడబ్ల్యూజె(టిజిఎఫ్)జిల్లా కార్యదర్శి చిత్రారవి, నాయకులు వెంకటరమణ, కోటేశ్వర్ రావు,జగదీశ్ ,రజినీకాంత్,గుద్దేటి రమేశ్ బాబు,రాఘవ,చక్రి,జానిపాష,నాగరాజు,టౌన్ రిపోర్టులు రాంబాబు,సాయి,గోపి,ఉమేశ్ ,రవి, మహిళ జర్నలిస్టులు మధులత,ఈశ్వరీ , ఫ్రింట్ అండ్ ఎలక్రానిక్ మీడియా ప్రతినిధులు ,వీడియో,ఫోటో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి అధికారుల నిర్లక్ష్యం వల్లే సంఘాల్లో అవినీతి



## గ్రామైక్య సంఘాల్లో ఆడిట్ చేపట్టాలివిధుల పట్ల అలసత్వం వహించే అధికారులను తొలగించాలి

## యువజన కాంగ్రెస్ మండల నాయకుడు మాడుగుల సంపత్ కుమార్

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 24(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని భరతమాత మండల సమాఖ్య పరిధిలో అన్ని గ్రామైక్య సంఘాల్లో ఉన్నతాధికారులు ఆడిట్ నిర్వహించాలని యువజన కాంగ్రెస్ మండల నాయకులు మాడుగుల సంపత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మండలంలో ఏపీఎం, సీసీలు, వివోఏలు విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని, తద్వారా పేద మహిళ సభ్యులు ఆర్థికంగా నష్టపోతున్నారని స్పష్టం చేశారు. సంఘాల నిర్వహణ, రికార్డుల తనిఖీ ప్రక్రియ సక్రమంగా చేపట్టకపోవడం వల్ల అవినీతి చోటు చేసుకుంటుందన్నారు. అవినీతికి ఆస్కారం కల్పించేలా అధికారులు తీరు ఉందని, తూతూ మంత్రంగా సభ్యులతో సమావేశం, బుక్ కీపింగ్ పేరా డబ్బులు దండుకుంటున్నారే తప్ప సరైన రికార్డులు నిర్వహించడం లేదన్నారు. సీసీలు తమ బాధ్యత మరిచి వ్యవహరిస్తున్నారని, పరోక్షంగా అవినీతికి కారణమవుతున్నారని మండిపడ్డారు. సభ్యుల వద్ద నెలనెలా వసూలు చేసిన డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయకుండా కొంత మంది సొంతానికి వాడుకుంటున్నారని అన్నారు. బ్యాంక్ అధికారులు ఇంటికి వచ్చి అప్పు కట్టాలని అడిగే వరకు సభ్యుల డబ్బు ఎక్కడకు పోయిందో ఐకెపి అధికారులకు తెలియక పోవడం విడ్డరంగా ఉందన్నారు. బ్యాంకులో జమ చేస్తామని మహిళ సంఘంలో పనిచేసే కొందరు సభ్యుల నుండి వసూలు చేసిన డబ్బు జమ చేయకుండా సొంతానికి వాడుకుంటున్నారని, ఇలాంటివి భరత మాత మండల సమాఖ్య పరిధిలో చాలానే ఉన్నాయని, భరతమాత మండల సమాఖ్య పై డిఆర్డిఓ పిడి దృష్టి సారించాలని, మండలంలోని అన్ని గ్రామైక్య సంఘాలలో ఆడిట్ చేపట్టాలని కోరారు. అవినీతికి తావు లేకుండా ప్రతి నెల రికార్డుల నిర్వహణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో
# మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

## సిపిఎం జిల్లా 3వ మహాసభలో జిల్లా సమగ్రాభివృద్ధి పై తీర్మానం.




**జ్యోతి నగర్ నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

సిపిఎం జిల్లా 3వ మహాసభలు 2వ రోజు కా..సీతారాం ఏచూరి ప్రాంగణం (శ్రీ లక్ష్మి కేశవ ఫంక్షన్ హాల్) ఎన్.టి.పి.సి. లో ఆదివారం జరిగాయి.ఈసందర్భంగా జిల్లా సమగ్రాభివృద్ధి పై జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యం రావు తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానాన్ని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి బలపరిచగా ప్రతినిధులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.తీర్మానం.కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ నవంబర్ 26న జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో నిరసనలు తెలుపాలి.జిల్లాలో వ్యవసాయం అభివృద్ధికోసం పెండింగ్ ప్రాజెక్టులు, చెక్ డ్యామ్ లు నిర్మాణం పూర్తి చేసి పంటలకు సాగునీరు అందించాలి.లిజిల్లాలో ఎక్కువ పారిశ్రామిక ప్రాంతంగా ఉంది ఇక్కడ విమానాశ్రయం నెలకొల్పాలి.జిల్లాలోని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మైనింగ్ యునివర్సిటీ ఏర్పాటు చేయాలి.జిల్లా ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్న జిల్లా కేంద్రంలో బస్ డిపో లేదు, డిపోను వెంటనే ఏర్పాటు చేయాలి,జిల్లా కార్మిక శాఖ అధికారి లేకపోవడంతో ప్రతి పనికి కరీంనగర్ జిల్లా కు వెళ్లి పని చేసుకోవాల్సి వస్తుంది. దీంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున వెంటనే ను నియమించాలి.పెద్దపల్లి-కునారం రైల్వే పై ఓవర్ బ్రిడ్జి పనులు నత్తడకన జరుగుతున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వెంటనే పెద్దపల్లి - కునారం రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి.ఎన్.టి.పి.సి, సింగరేణి పరిశ్రమలను ప్రవేటికరణ ను నిలుపుదల చేయాలి.సిపిఎం ఆధ్వర్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 4 భూపోరట కేంద్రాలు నిర్వహించడం జరుగుతుంది అందులో సుమారు ఆరు వందల మంది పేదలు ఇండ్లు నిర్మించుకుని ఉంటున్నారు. వీరికి వెంటనే ఇంటి నెంబర్ల,ఇంటి పట్టాలు ఇవ్వాలని, వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలి.ఎస్.టి.పి.నిర్మాణం కోసం మల్లు స్వరాజ్యం కాలనీ (గంగా నగర్)లో 126 ఇండ్లు,70 ప్లాట్లు ప్రభుత్వం తీసుకుంది. వీరికి మరోచోట స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మించి, పట్టాలు ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చి సర్వేలు చేయించారు.వెంటనే వారికి స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మించాలి.జిల్లాలో నిర్మాణంలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూం లు పూర్తి చేసి అర్హులకు కేటాయించాలి.గోదావరిఖని నుండి ఎన్.టి.పి.సి. వరకు పై ఓవర్ బ్రిడ్జి లేకపోవడం వల్ల అనేక మంది ప్రయాణికులు మరణించడం జరిగింది. ప్రమాదాల నివారణకు పై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి,పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బై పాస్ రోడ్డు లేకపోవడం వల్ల వందలాది మంది ప్రయాణికులు చనిపోయారు వెంటనే బై పాస్ రోడ్డు నిర్మించాలి.జిల్లాలో పారిశ్రామిక ప్రాంతంగా ఉన్నప్పటికీ యువతకు ఉద్యోగ, ఉపాధి లేక నిరుద్యోగం పెరిగిపోతుంది. పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి.అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.జిల్లా కోర్టు నిర్మాణం కోసం స్థలంకేటాయించారు. పనులు ప్రారంభం కాలేదు.వెంటనే చేపట్టి పూర్తి చేయాలి.దేశంలో 3వ సారి అధికారం లోకి వచ్చిన తరువాత ప్రధాని మోడీ ప్రభుత్వం రోజురోజుకు కార్పొరేట్, మతోన్మాద విధానాలను వేగంగా ముందుకు తీసుకువస్తుంది. దీనికి అడ్డుకట్ట వేయడానికి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికల హామీలు 6 గ్యారంటీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగిలిన 5 హామీలు నెరవేర్చలేదు. అందుకు వెంటనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈ మహాసభలో తీర్మానం చేశారు.

## అభివృద్ధి పనుల కోసం రూ.50 లక్షల నిధులు మంజూరు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్ ), నవంబరు 24:**

మండలంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.50 లక్షలు మంజూరయినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ తెలిపారు. స్టేషన్ ఘనపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ మేరకు మ%శీ%జూరు పత్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం స్థానిక నాయకులు, మహిళ సంఘాల సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన వారికి అందజేశారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆశ్వరావుపల్లి గ్రామంలో మహిళా మండలి భవన నిర్మాణాల కోసం అలాగే ఇబ్రహీంపూర్, ఫతేషాపూర్ గ్రామాలలో ఎస్సీ కమ్యూనిటీ హాల్లు, కోడూరులో కురుమ సంఘం భవన నిర్మాణం, కుర్చపల్లి గ్రామంలో విద్యుత్తు సబ్-స్టేషన్ నిర్మాణం కోసం మంజూరయిన నిధుల పత్రాలను కడియం శ్రీహరి పలువురికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్రెడ్డి, లింగాజీ, మేకల నరేందర్, భాస్కర్, గట్టయ్య, యాదయ్య, బిక్షపతి, ఉపేందర్, పోకల శ్రీనివాస్, షబ్బీర్ మియా, హయత్ అలీ, కొంరయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర డిజిపి డా. జితేందర్ చేతుల మీదుగా రామగుండము ట్రాఫిక్ ఎసిపి కి ప్రశంసాపత్రం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




రామగుండము ట్రాఫిక్ ఎసిపి జే.నరశింహులు పరకాల పోలిస్ స్టేషన్ లో సిఐ గా పని చేస్తున్నప్పుడు అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న నిందితుడిపై కేసు నమోదు చేసి అట్టి కేసు దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ ఫైల్ చేయగా సాక్షుల విచారణ అనంతరం గౌరవ మేజిస్ట్రేట్ నిందితుడికి 10 సం,, ల కఠిన కారాగార జైలు శిక్ష మరియు పది వేల రూపాయల జరిమానా విదించడమైనది.ఛార్జ్ షీట్ ఫైల్ చేయుటలో మరియు నిందితుడికి శిక్ష పడేటట్లు ఉత్తమ ప్రతిమ కనబరిచిన రామగుండము ట్రాఫిక్ ఎసిపి జే.నరశింహులు గారిని తెలంగాణా రాష్ట్ర గౌరవ డిజిపి డా,, జితేందర్ ఆభినందిస్తూ ప్రశంస పత్రం అందజేశారు.

## మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య మృతి



**- పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం...**

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)**

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడిన అబ్బయ్య సేవలు మరువలేనివి అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధిలో తన ముద్ర వేశారని అలానే ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి ఆయన అహర్నిషలు కృషి చేశారన్నారు. 2009లో తాను ఖమ్మం నుంచి ఎంపీగా గెలిచిన సమయంలో అబ్బయ్యకు ఇల్లందు నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున టికెట్ ఇప్పించి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. అబ్బయ్య గారి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు

## బీద విద్యార్థినికి కొండ బోలు సురేష్ ఆర్థిక సహాయం




**ఖమ్మం/ వైరా నవంబర్ 24 (అక్షరంన్యూస్)**

చదువుల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు సహాయం అందించడానికి ఎంతో మంది దాతలు సహకరిస్తున్నారని అధికంగా వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని ధైర్యంగా ఉన్నత చదువులు కొనసాగించాలని మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఈరోజు వైరా లో చదువులలో ప్రతిభ కనబరుస్తూ %బూవీ% ద్వితీయ సంవత్సరం చదువుతున్న దివ్వెల జ్యోతిర్మయి అనూష కు ఖర్చులు నిమిత్తం పది వేల రూపాయాలను సోమవర%శీ% గ్రామానికి చెందిన ప్రముఖ ప్రవాస భారతీయులు కొండబో లు సురేష్ గారు వారి సోదరి కొండ బోలు లలిత గార్ల దాతృత్వంతో ఉపాధ్యాయులు జీవి సూర్యప్రకాష్ రావు, పెను గొండ ఉపేందర్ రావు ద్వారా అనూష బీద స్థితిని,%బూవీ% చదవడానికి పడుతున్న ఆర్థిక ఇబ్బందులను తెలుసుకొని అనూషకు ఆర్థిక సహాయాన్ని వైరా మండల విద్యా శాఖా ది కారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అనూష తల్లి వెంకట లక్ష్మి కి వైరా మండల వనరుల కేంద్రంలో లో జరిగిన కార్యక్రమం లో మాట్లాడుతూ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మల్లేశ్వరరావు, రామడుగు శ్రీనివాసాచారి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై కళాజాత




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 24 :**

ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకుని కలెక్టర్ ఆదేశాల మేరకుప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆదివారం మండలంలోని మాధారం, నిడిగొండ, ఆశ్వరావుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రజలకు కళాజాతా ద్వారా అవగాహన కల్పిం చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన తదితర ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాతా ద్వారా ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించడానికి నిర్వహించిన కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. కార్యక్రమంలో కళాకారులు జనగామ శంకర్, పినమల సాంబయ్య, ఎడవెల్లి విజయ. భావండ్లపల్లి చిరంజీవి, తిప్పర్తి శ్రీనివాసులు, గడిపె బాలయ్య, ముక్కెర సంపత్ కుమార్, బొమ్మెర రవి తదితరులు పాల్గొన్నారు

## యాచకులకు భోజన ప్యాకెట్లు అందించిన పెరుగు ప్రసాద్..







**ఖమ్మం/ వైరా నవంబర్ 24 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లాలో రోడ్ల వెంట తిరుగుతున్న యాచకులకు తల్లాడ మండలంలోని మంగాపురం ప్రధాన రహదారి పక్కన ఉన్న ఆంటోనీ స్టూడియో అధినేత పెరుగు ప్రసాద్ యాదవ్ భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. తన కారులో భోజన ప్యాకెట్లను ఉంచి రోడ్ల వెంట ప్రయాణించే యాచకులకు భోజనం ప్యాకెట్లు అందించారు. తల్లాడ నుండి ఖమ్మం వరకు వెళ్లి ప్రధాన రహదారి వెంట ఉన్న బిచ్చగాళ్లకు వాటిని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తన సొంత ఖర్చులతో ప్రతి శనివారం యాచకులకు ఇలా భోజనం అందిస్తానని పేర్కొన్నారు. తాను ఆ ఒక్క రోజు ఉపవాసం ఉండి యాచకులందరికీ భోజనం అందించిన అనంతరం ఉపవాసం విడుస్తానని పేర్కొన్నారు. యాచకులు దేవుళ్ళతో సమానమని, మానవసేవే మాధవసేవగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాకదని శ్రీనివాసరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ జన సేవా సమితి సమాజ అభివృద్ధికి కృషి చేయాలి..

**మన జాతి ఎంతో గొప్పదని మన జిల్లా ఎంతో ఆదర్శవంతమైన జిల్లా...**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కమ్మ జనసేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన ...**



**ఖమ్మం/ వైరా నవంబర్ 24 (అక్షరంన్యూస్)**

కమ్మ జన సేవా సమితి సమాజ అభివృద్ధికి పాటుపడాలని సేవా రంగాలలో ముందుండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో కొల్లి వారి మామిడితోటలో కమ్మ జనసేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన పూజలు ఘనంగా నిర్వహించారు. వన సమారాధన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండ బాల కోటేశ్వరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కమ్మ జన సేవా సమితి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మన జాతి ఎంతో గొప్పదని మన జిల్లా ఎంతో ఆదర్శవంతమైన జిల్లా వ్యవసాయ రంగంలో ముందున్న జిల్లా అని అన్నారు. కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక మాస సందర్భంగా కుటుంబ సమేతంగా పూజలు వనభోజనాలు చేసుకోవడం మంచి శుభప్రదం అని అన్నారు. కమ్మజన సేవకులు సేవ రంగాలలో ముందుండాలని పూర్వం నుంచి మన జాతి వ్యవసాయ రంగానికి కట్టుబడి ఉందని అన్నారు రాజకీయ రంగాలలో సేవా రంగాలలో ముందు ఉండాలని కోరారు. మన పిల్లలు ఏ దేశంలో ఉన్న మన కట్టుబాట్లను మన కుటుంబాలను ఆదర్శంగా ఉంచే విధంగా చూడాలని తల్లిదండ్రులు సుఖసంతోషాలతో ఉండే విధంగా చూడాలి కోరారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నింపారని అన్నారు. రాజకీయ రంగాలలో సినీ రంగాలలో ముందుండే విధంగా కృషి చేశారని అన్నారు. పూర్వీకుల నుంచి మన జాతికి ఎంతో గౌరవం ఉందని విద్య వైద్య రంగాలలో సైతం ముందుందని అన్నారు మన జాతి ఐక్యతను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత నిప్పు వెంకటయ్య,సూర్యదేవర శ్రీధర్, కట్ట కృష్ణార్జున్,పొదిలి హరినాథ్, చింతనిపు రాంబాబు, హనుమంతరావు, శ్రీరామనేని భాస్కర్ ,కొల్లి రమేష్ జాలాది రామకృష్ణ, చెరుకూరి చలపతి, కమ్మ జనసేన సమితి సంఘం నాయకులు కుటుంబీకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణ.!!

**ఆక్రమణకు గురి అయిన"యునాని ఆయుర్వేద వైద్యశాల"...**

**పంచాయతీ అధికారులు పలుమార్లు హెచ్చరికలు చేసినప్పటికీ ఫలితం శూన్యం...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/బూర్గంపాడు/ నవంబర్-24/అక్షరం న్యూస్/**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాక ప్రధాన రహదారుల పక్కనే ఉన్న యునాని ఆయుర్వేద వైద్యశాల ను గత కొద్ది రోజుల క్రితం శిథిలావస్థకు వచ్చిన నేపథ్యంలో దానిని పంచాయతీ అధికారులు కూల్చడం జరిగింది. ఈ నేపథ్యంలోనే,గత కొద్ది రోజులుగా నిర్మానుషంగా ఉన్న ఇట్టి ప్రభుత్వ స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించుకొని ఆ స్థలంలో ఇనుప స్తంభాలతో పాటుగా మెట్ల నిర్మాణం కూడా చేశాడు. దీని విషయమై పంచాయతీ సెక్రటరీ పలుమార్లు హెచ్చరించినప్పటికీ, అధికారులు మాటలు పెడచెవిన పెట్టి ఆయన ఇష్టానుసారంగా నిర్మాణాలు చేస్తున్నాడు. ప్రభుత్వ స్థలాని ఆక్రమించినప్పటికీ పంచాయతీ అధికారులు ఇప్పటి వరకు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానిక ప్రజలు, పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు ఇట్టి ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. పంచాయతీ సెక్రటరీ వివరణ:- యునాని ఆయుర్వేద వైద్యశాల ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని విషయం గురించి సారపాక పంచాయతీ సెక్రెటరీని అక్షరం పేపర్ విలేఖరి వివరణ కోరగా, ప్రభుత్వ స్థలాన్ని ఎవరు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా, వారి వివరణ తెలిపారు.

# ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం...!

**ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.**

**మీడియా కమిటీని ఆహ్వానించిన బుస్సా దశరథం.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 25 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా మీడియా కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. మీడియా కమిటీ జిల్లా చైర్మన్ గా జిల్లా రమేష్, కో చైర్మన్ గా తాటిపల్లి నరసింహస్వామి, ల తో పాటు మీడియా కమిటీ సభ్యులు తమ్మిశెట్టి రాజు, దినేష్, కూర సంతోష్, జొన్నల రాజు, శరత్, రేగూరి లక్ష్మణ్, దినేష్, లు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# ఎన్టిపిసి సెయింట్ క్లియర్ పాఠశాలలో ఘనంగా ఎన్ సి సి డే వేడుకలు




**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సి సి) 76వ దినోత్సవ వేడుకలను ఆదివారం ఎన్టిపిసి పెర్మనెంట్ టౌన్షిప్ లోని సెయింట్ క్లేర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్ సి సి కేర్ టేకర్ అధికారి శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డోమినిక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ యువతను క్రమశిక్షణ దేశభక్తి గల పౌరులుగా తీర్చిదిద్దిలనే ముఖ్య ఉద్దేశంతో పాఠశాల,కళాశాలల విద్యార్థులకు శిక్షణ కోసం ఏర్పాటు చేయబడిందే ఎన్ సి సి అన్నారు. గోదావరిఖనిలోని అనాథ ఆశ్రమం లోని పిల్లలకు స్టేషనరీ నోట్ బుక్స్ అందజేయడంతో పాటు పాఠశాల ఆవరణలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ద్రోహి కేటీఆర్ గో బ్యాక్




**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 24.**

మానుకోట గిరిజన జీవితాలతో చెలగాటమాడిన భారాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును మానుకోటలో అడుగుపెట్టనీయమని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ హెచ్చరించారు. అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మానుకోటలో నేడు కేటీఆర్ చేపట్టబోయే ధర్నాకు వ్యతిరేకంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని బాబు నాయక్ తండాలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ గో బ్యాక్ అంటూ మానుకోటలో ఎందుకు వస్తున్నావు లగచర్ల లో జరిగిన ఘటనకు మానుకోటలో చేపట్టబోయే ధర్నాకు సంబంధం ఏమిటి? మీరు గిరిజన పక్షాన ఉండి ఉంటే గతంలో మీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బాబు నాయక్ తండ గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న వారసత్వ భూములను మెడికల్ కాలేజీ, ఎస్పీ కార్యాలయం కోసం దాదాపుగా వంద ఎకరాల భూమిని గిరిజన ప్రజల నుండి గుంజుకున్నది మీ పార్టీ కాదా అని ప్రశ్నించారు. అప్పుడు మీకు గిరిజనులు గుర్తుకు రాలేదా..? గిరిజన మహిళలు అని చూడకుండా అర్ధరాత్రి జైలుకు పంపించింది మీరు కాదా..? అప్పుడు ఎందుకు పరామర్శించడానికి రాలేదు మానుకోట లో ఉన్న మీ ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రి గిరిజన భూములను కబ్జా చేసుకుని గిరిజలకు ఇబ్బందులకు గురిచేస్తే అప్పుడు నువ్వు మీ అయ్యా ఏ ఫామ్ హౌస్ లో పడుకున్నారు అని అన్నారు. గిరిజనులపై లేని ప్రేమ ఇప్పుడు ఎట్లా గుర్తుకొచ్చింది గిరిజనుల భూముల కోసం గిరిజన వార్డు కౌన్సిలర్ బానోత్ రవి నాయక్ పోరాటం చేస్తుంటే మీ దగ్గరికి వచ్చి కూడా వేడుకుంటే మీరు ఏం చేశారు మీరు హత్య చేపిచ్చింది మీ ప్రభుత్వం కాదా అప్పుడు ఎక్కడ ఉన్నారు మీరందరూ అని ప్రశ్నించారు ప్రశాంతంగా ఉన్న మానుకోట జిల్లాను రణరంగంగా మార్చొద్దని హెచ్చరించారు మానుకోట జిల్లాకు ఒక చరిత్ర ఉంది మానుకోట రాళ్లు అంటేనే దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది కాబట్టి ఖబర్దార్ కేటీఆర్ నీ మానుకోట పర్యటన మానుకో అని హెచ్చరించారు నీ ప్రభుత్వంలో మానుకోటలో గిరిజన రైతులపై జరిగిన ఘటనలపై సమాధానం చెప్పాలి బాబు నాయక్ తండా ప్రజలకు మహిళలకు క్షమాపణలు చెప్పాలి మీరు మానుకోట లో వస్తే అయ్యేది లేదు పోయేది లేదు మీరు చేసిన ఘనకార్యాలు మానుకోట గిరిజన ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. గతంలో కూడా మిమ్ములను ఓడిస్తే కూడా నీకు బుద్ధి రావడం లేదు మీ ఇంట్లో నాలుగు ఉద్యోగాలు ఊడిపోగానే గిరిజన ప్రజలు గుర్తుకొస్తున్నారు అని ఎద్దేవా చేశారు." చలో లగుచెర్ల." 26వ తేదీన లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ రామ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన ప్రజలకు మద్దతుగా వారికి న్యాయం జరగడం కోసం కార్యక్రమం చేయడానికి పిలుపునిచ్చారు. కేటీఆర్ మీకు ఒకటే సవాల్ విసురుతున్నాం నిజంగా గిరిజనుల పట్ల నీకు ప్రేమ అభిమానం ఉంటే మాతో లగచర్లకు రండి అక్కడ ఉన్న గిరిజన ప్రజలను పరామర్శిద్దాం కానీ ప్రశాంతంగా ఉన్న మానుకోట జిల్లాలో ఉన్న గిరిజనుల మధ్య చిచ్చు పెట్టడానికి వస్తున్నారా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్ టౌన్ అధ్యక్షుడు హాథిరం నాయక్ జిల్లా యువజన అధ్యక్షుడు సాయి నాయక్ జిల్లా నాయకులు వినోద్ నాయక్ భూ బాధితులు భూక్య పద్మ భూక్య అమ్మాయి భూక్య అనసూర్య బుజ్జి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులు... సింగరేణి అధికారుల బానిసలు కాదు... కక్షపూరిత చర్యలు తగ్గించండి

## బెదిరింపులతో భయభ్రాంతులకు గురిచేస్తున్న అధికారుల వైఖరి ఖండిస్తున్నాం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**




సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుల పట్ల అధికారుల వైఖరి రోజు రోజుకీ కక్షపూరితంగా ఉన్నదనీ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ ఒక ప్రకటనలో విమర్శించారు. కాంట్రాక్టు కార్మికుల అంటే కట్టు బానిసలుగా చూస్తున్న నేపథ్యం కొనసాగుతున్నది. కాంట్రాక్ట్ కార్మికుల మూలంగానే లాభాలు వస్తున్నాయని విషయాన్ని మరిచి కాంట్రాక్ట్ కార్మికులను ఉద్యోగ భద్రత లేకుండా చేయాలని అధికారులు అనేక కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రశ్నించే వారినీ, నిలదీసే వారిని కక్షపూరితంగా వ్యవహరించడం పనుల నుండి తొలగించడం, పని ప్రదేశాలు మార్చడం ముఖ్యంగా మహిళా కార్మికులను తీవ్ర వేధింపులకు గురి చేయడం కొనసాగుతున్నది. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను తమ మాట వినలేదని తమకు బానిసలుగా వ్యవహరించలేదని కుట్రతో టెండర్ పరిధి దాటి బయట టెండర్లల్లోకి పనులకు వెళ్లాలని ఆదేశించడం అధికారుల నియంతృత్వానికి నిదర్శనం. ఇదే వైఖరి కొనసాగితే సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికుల నుంచి అధికారులకు ప్రతిఘటన తప్పదని తెలియజేస్తున్నాం. ఒక్కో అధికారి తమ ఇండ్లలో ముగ్గురు కాంట్రాక్టు కార్మికుల చేత వెట్టిచాకిరి పనులు చేయించుకుంటున్న పరిస్థితి ఉన్నది. సింగరేణి సంస్థ తమ సొంత జాగీర్ లాగా అధికారులు వ్యవహరిస్తున్నారు. కాంట్రాక్ట్ కార్మికులు కూడా మనుషులేనని అధికారులు గుర్తించాలని తెలియజేస్తున్నాము. కాంట్రాక్ట్ కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం అధికారులు వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. యాజమాన్యానికి కార్మికులకు మధ్య కాంట్రాక్టర్ ఉన్నప్పటికీ ప్రత్యక్షంగా కార్మికులపై సింగరేణి యాజమాన్యమే నిరంకుశ చర్యలకు పాల్పడుతున్నది. సమస్య వచ్చినప్పుడు మాకేం సంబంధం లేదని తప్పించుకునే సింగరేణి యాజమాన్యం వేదింపులలో మాత్రం మేమే ముందు అని అంటున్నది. అధికారులు ఇప్పటికైనా కాంట్రాక్టు కార్మికుల పట్ల కక్షపూరిత వైఖరిని మానుకోవాలని ఇండ్లలో పని చేయించుకునే విధానాన్ని స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తున్నాం లేనట్లయితే సింగరేణి వ్యాప్తంగా అధికారుల వైఖరికి నిరసనగా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

# రామగుండం నియోజకవర్గంలో విద్యాసంస్థలు తెచ్చిన ఎమ్మెల్యేకు నీరాజనం పలికిన కాంగ్రెస్ శ్రేణులు


**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం ప్రాంతాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చేందుకు స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కృషి చేస్తున్నారు. దానిలో భాగంగా ఈ ప్రాంతానికి నర్సింగ్ కళాశాల మరియు ఇంటిగ్రేటెడ్ కళాశాలలను జీఓ నెం.183 మరియు ఇంటిగ్రేటెడ్ స్కూల్ జీఓ నెం.ఆర్టీ 223, జీఓ ఆర్టీ నెం.190 ఎస్ఈ(ట్రెజరీ) డిపార్ట్‌మెంట్ తేది:10%-10-%2024న మంజూరు కావడం జరిగింది. దానిలో భాగంగా నర్సింగ్ కళాశాలకు రూ.26కోట్లు మంజూరు చేసి 60సీట్లతో అనుమతి లభించింది. దీనిని పురస్కరించుకుని స్థానిక పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం 300మంది కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీశాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మరియు రామగుండం శాసన సభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, వైద్య శాఖ మాత్యులు దామోదర రాజనరసింహ చిత్రపటాలకు పాలాభిషేకం మరియు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, నగర మేయర్ బంగి అనీల్ కుమార్, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, టీపీసీసీ సెక్రటరీ కాల్వ లింగస్వామి హాజరై మాట్లాడుతూ రామగుండం ప్రాంతం అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని ప్రజా శ్రేయస్సునే లక్ష్యంగా నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న మా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌పై బురద జల్లే ప్రయత్నం మరియు మతి భ్రమించి మాట్లాడుతున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో కేజీ టు పీజీ విద్య అని ప్రజలను మోసం చేయడం జరిగింది. అసత్య ప్రకటనలు చేసి కాలయాపన చేశారు. మా ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి తద్వారా ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. అంతేకాకుండా రామగుండం ప్రాంతానికి వందల కోట్ల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. దానిలో భాగమే 800మెగావాట్ల పవర్ ప్రాజెక్టుకు రూ.8500కోట్లు కేటాయించారు. దాని ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. మరియు 3%ఇ%800 పవర్ ప్రాజెక్టుకు 2400మెగావాట్ల పవర్ ప్రాజెక్టుకు మంజూరు చేయించడం జరిగింది. ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి చొరవ తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఐటీశాఖ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు కి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కు, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కా న్ సింగ్ రాజ్ ఠాకూర్ కి ,కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిపిసిలో ఉత్సాహభరితంగా ప్రారంభమైన సిపిఎం పెద్దపెల్లి జిల్లా 3వ మహాసభలు

## దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కే భూపాల్ పిలుపు






**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణం లక్ష్మీ కేశవ ఫంక్షన్ హాల్, ఎన్ టి పి సి లో సిపిఎం పెద్దపెల్లి జిల్లా 3వ మహాసభలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ముందుగా సమావేశావరణంలో రాష్ట్ర నాయకులు ఎర్రజెండా ఎగురవేశారు.ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కే భూపాల్ మాట్లాడుతూఅస్సాంలో అత్యాచారాలు, జమ్ము కాశ్మీర్ ను ముక్కలు చేయడం, మణిపూర్ లో జాతుల మధ్య చిచ్చుపెట్టి మారణ హోమాన్ని సృష్టిస్తున్నారని,వివిధ మతాలు, కులాలు, భాషలు, సంస్కృతులు కలగలిపిన భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగిన దేశంలో మతాల మధ్య, ప్రాంతాల మధ్య, సంస్కృతిల మధ్య అనేక చిచ్చులు పెడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ హిందూ ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంది. హిందూ ఆధిపత్యం ఉండాలంటున్నారు. అంటే అది బ్రాహ్మణీయ భావజాల ఆధిపత్యం కింద లెక్క, కాబట్టి దీన్ని సోషలిస్టులు, కమ్యూనిస్టులు, అభ్యుదయ వాదులు, సామాజిక కార్యకర్తలు అందరూ కూడా వ్యతిరేకించి,ఐక్యంగాపోరాడాలని సిపిఎం పార్టీ పిలుపునిస్తోంది.మహాసభల ప్రారంభ సూచికంగా సిపిఎం సీనియర్ నాయకులు ఎన్ బిక్షపతి జెండా ఆవిష్కరించారు.అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి జ్యోతి మరియు కే భూపాల్ అమరులైన మల్లు స్వరాజ్యం, సీతారాం ఏచూరి చిత్రపటాలకు పూలమాల వేసి, నివాళులర్పించారు.నాంసాని శంకర్ అధ్యక్షతన ప్రతినిధుల సభ ప్రారంభమైంది.గత మహాసభల నుండి ఈ మహాసభల వరకు అమరులైన సిపిఎం నాయకులు బుద్ధదేవ్ భట్టాచార్య, మల్లు స్వరాజ్యం, సీతారాం ఏచూరి తదితర నాయకులకు సంతాప తీర్మానం జి జ్యోతి ప్రవేశపెట్టి, సభ రెండు నిమిషాలు మౌనం పాటించి, సంతాపం తెలియజేశారు.మహాసభల ప్రతినిధులను ఉద్దేశించి సిపిఎం సీనియర్ నాయకులు, ఆహ్వాన సంఘం కోశాధికారి ఎన్ బిక్షపతి స్వాగత ఉపన్యాసం చేశారు. మహాసభల వేదిక పైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి జ్యోతి, రాష్ట్ర కమిటీ సభ్యులు కే భూపాల్,జిల్లా కార్యదర్శి వై యాకయ్య, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ ముత్యంరావు, ఏ మహేశ్వరి, వేల్పుల కుమారస్వామి, ఎం రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు మెండే శ్రీనివాస్, బూడిద గణేష్,ఎం సారయ్య, నాంసాని శంకర్, డి కొమురయ్య,ఎస్ రవీందర్, గిట్ల లక్ష్మారెడ్డి, ఎన్ బిక్షపతి,కే అశోక్, ప్రముఖ న్యాయవాది మేకల మల్లేశం యాదవ్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకురాలు శైలజ మరియు పెద్దపెల్లి జిల్లా నుండి 150 మంది పార్టీ ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి..!



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 24 అక్షరం న్యూస్:**
మాలల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్సులో నిర్వహించనున్న మాలల సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం "మాలల సింహాగర్జన" బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టిన ఎస్సీ వర్గీకరణను వెంటనే నిలిపివేయాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి అనగా 2014 జూన్ 2 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి పథకాల వారిగా లబ్ధిపొందిన (59) షెడ్యూల్ కులాల వారిగా వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని, అలాగే వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలను కులాల వారిగా బహిర్గతం చేయాలని, రాష్ట్రంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం 15 నుంచి 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సంక్షేమ ఫలాలు, దళిత బందు లబ్ధిదారుల జాబితాను కులాల వారిగా విడుదల చేయాలని, గురుకుల, ఓవర్సీస్ విద్యా రంగాల్లో లబ్ధిపొందిన మాల, మాదిగ ఉప కులాల వారిగా లెక్కలతో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియను ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదో బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేస్తూ ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో ఆర్డినేటర్ కొవ్వూరి వేణు, జంజర్ల జ్ఞాని, నాయకులు దార మధు, దాసరి రామస్వామి, పొనగంటి రాజనర్సు, గుర్రం లక్ష్మిమల్లు, అంబటి కనకయ్య, మట్ట నర్సయ్య, మట్ట రాజయ్య, భూపెల్లి మల్లేష్, గంధం కృష్ణ, ఆటో నర్సయ్య, కూనమల్ల రాజనర్సు, మట్ట శంకర్, అంబటి కొండాల్, మంగ సంతోష్, మెరుగు కుమార్, పలిగిరి చందర్, సుంకిత సదయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి రామగుండం కు ఉత్తమ సీఈవో అవార్డులతో పాటు మరో నాలుగు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
అత్యంత ప్రతిష్టాత్మకమైన తొమ్మిదవ అపెక్స్ ఇండియా హెచ్ఆర్ అండ్ సేఫ్టీ ఎక్సెన్స్ అవార్డ్స్ లో రామగుండం ఎన్టిపిసి 5 అవార్డులు కైవసం చేసుకుంది. రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల రీజనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండు కు ఉత్తమ సీఈఓ అవార్డు లభించింది. దాంతోపాటు
ఉత్తమ ఎన్టిపిసి రామగుండం 9వ అపెక్స్ ఇండియా హెచ్ఆర్ అండ్ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024లో 4 అవార్డులు లభించాయి. ఈ అవార్డులు గోవాలో తాజ్ హోటల్లో . శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు.
1. అపెక్స్ ఇండియా టెక్నాలజీ ఎక్సలెన్స్లో ప్లాటినం
2. హెచ్ఆర్ ఎక్సలెన్స్లో బంగారం
3. ట్రైనింగ్ ఎక్సలెన్స్లో గోల్డ్
4. థర్మల్ పవర్ సెక్టార్ కేటగిరీలో ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీలో బంగారం అవార్డులు దక్కాయి. అవార్డులను ఎన్టిపిసి రామగుండం హెచ్ఆర్ ఈజీఎం విజయ్ కుమార్ సిగ్ధర్ ఇతర అధికారులు అందుకున్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం సిమెంట్ బెంచీలు వితరణ




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 24 అక్షరం న్యూస్**
రామగిరి మండలం పన్నూర్ గ్రామానికి చెందిన కుంట రామచంద్రయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు కుంట కుమారస్వామి పన్నూర్ మెయిన్ సెంటర్ లో 2 సిమెంట్ బెంచీలు,మార్కెట్ పరిధిలో 2 సిమెంట్ బెంచీలు,పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 2 సిమెంట్ బెంచీలు,ఏర్పాటు చేశారు. ఈ బెంచీలు ప్రారంభానికి ముఖ్య అతిథులుగా లొంక కేసారం సర్పంచ్ ఎండి మంజూరు, పన్నూర్ గ్రామ ఎంపిటిసి చిందం మహేష్, కల్వచర్ల మాజీ సర్పంచ్ దేవ రామస్వామి, హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముత్యాన్న,ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎంపిక



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 24 అక్షరం న్యూస్**
సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన పూదరి సత్యానారాయణ గౌడ్ ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియం ఫతేమైదాన్ క్లబ్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షునిగా కానుగంటి సురేష్ కుమార్, ప్రధానకార్యదర్శిగా రిక్కల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా మినం వికెష్ కుమార్ లు ఎంపిక కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఉపాధ్యక్షునిగా పూదరి సత్యనారాయణ గౌడ్ తో పాటు సంయుక్త కార్యదర్శిగా గన్ను విజయభాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యునిగా కరుణాకర్ రెడ్డిలు ఎంపికయ్యారు. నూతన కార్యావర్గాన్ని సీఈఓ ప్రేమ్ రాజ్ శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు.

# చారిత్రాత్మకమైన తీర్పునిచ్చిన మహారాష్ట్ర ఓటర్లు

### తెలంగాణాలో సైతం వ్యూహాత్మకంగా అడుగులు దేశంలో కాంగ్రెస్ కథ కంచికి చేరింది

### ఉచితాలు, అబద్దాలను నమ్మని ప్రజలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ రెడ్డి



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 24 అక్షరం న్యూస్**
కాంగ్రెస్ పార్టీ ఉచితాలు అబద్దాల ప్రచారాన్ని మహారాష్ట్ర ప్రజలు తిరస్కరించి ఖచ్చితమైన గుణపాఠం చెప్పారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి అన్నారు మహారాష్ట్రతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి-ఎన్డిఏ విజయదుందుభి మోగించిన సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడారు ఆర్నెళ్ళ క్రితం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ యుపిఏ మిత్రపక్షాల పట్ల దేశ ప్రజలు కొంత సానుభూతుని చూపారని కానీ అతికొద్ది సమయంలోనే కాంగ్రెస్ పార్టీ కుటిలనీతిని అర్థం చేసుకున్న ప్రజలు ఆ పార్టీని బొందపెట్టడం జరిగిందన్నారు. మిత్రపక్షాలను ముంచిన కాంగ్రెస్..కాంగ్రెస్ పార్టీ మునిగిపోయిన నావగా అభివర్ణించిన సురేష్ రెడ్డి ఆ పార్టీని నమ్ముకున్న మిత్రపక్షాలను సైతం ముంచుతున్నదని ఎద్దేవ చేశారు కాంగ్రెసును నమ్ముకున్న పాపానికి రాజకీయ కురువృద్ధుడు ఎన్సిపి నేత శరద్ పవార్ ఉద్ధవ్ శివసేన పార్టీ నిండా మునిగిందని తెలిపారు. కాంగ్రెసును నమ్ముకున్న ఏ పార్టీ మనుగడ సాధించిన ధాఖలాలు లేవన్నారు.తెలంగాణాలో వ్యూహాత్మకంగా..రానున్న రోజులన్నీ భారతీయ జనతా పార్టీవేనని స్పష్టం చేసిన సురేష్ రెడ్డి తెలంగాణాలో అధికారంలో రావడం కోసం వ్యూహాత్మకంగా అడుగులువేస్తున్నట్లు పేర్కొన్నారు చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ అధిగమిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీ పట్ల ప్రజల్లో సంపూర్ణమైన నమ్మకం ఏర్పడిందని దానిని బాసటగా చేసుకొని తెలంగాణాలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధిని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు రైతులు విద్యార్థులు అన్ని వర్గాల నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఇచ్చిన హామీలను మరిచి నిలదీసిన ప్రజలను బెదిరింపులకు గురిచేయడం దాడులకు పాల్పడటం చేస్తున్నారని తెలిపారు పెద్దపల్లిలో సైతం ప్రజాప్రతినిధులు అదే పంథాను కొనసాగించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు నిస్వార్థ సేవలను అందిస్తామని సురేష్ రెడ్డి భరోసా ఇచ్చారు ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు వేల్పుల రాజన్న పటేల్ దేవిడి రజినీకర్ రెడ్డి తదితర్లులు పాల్గొన్నారు

## వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

### ... జెండా ఊపి ప్రారంభించిన నా వైద్య ఆరోగ్యశాఖ అధికారి




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 24 అక్షరం న్యూస్:**
ప్రపంచ ఆంటీ మైక్రోబియల్ వారోత్సవాల ముగించు కార్యక్రమం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి వాక్ తాన్ ( ర్యాలీ) నీ పురవీధుల గుండా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన డాక్టర్ దగ్గర పరీక్ష చేయించుకుని సరియైన ఆంటీ బయాటిక్స్ మందులు సరైన డోసులో పూర్తి కాలం వాడాలని అని అన్నారు. సూక్ష్మజీవుల ఇన్ఫెక్షన్ బారిన పడకుండా చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మలవిసర్జన తర్వాత వంట వండుటకు ముందు ఆహారం భుజించుటకు ముందు చేతులు సబ్బుతో పరిశుభ్రం చేసుకోవాలన్నారు. ఒకరు వాడే మందులు మరి ఒకరు వాడకూడదు అని అన్నారు. ఈ విషయంలో ప్రజలు అవగాహన పెంచుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కిరణ్ డిప్యూటీ డిఎం ఎచ్ ఓ, మంథిని , స్థానిక వైద్యులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మమత, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ కిరణ్, అనిల్ క్వాలిటీ మేనేజర్, వెంకటేశ్వర్లు డిప్యూటీ డెమో, రాజేష్ ఎం పి హెచ్ ఈ ఓ మరియు పి ఎచ్ సి రాగినేడు రాఘవపూర్ యు పి ఎచ్ సి పెద్ద పెల్లి ఆరోగ్య కార్యకర్తలు ఆశలు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## శృతిరెడ్డిని పరామర్శించిన బొడ్డుపల్లి



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 24.**
వెన్నం శృతి రెడ్డిని మా అసోసియేషన్ అధ్యక్షులు, లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం పరామర్శించారు. మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన వెన్నం శృతి రెడ్డి తండ్రి వెన్నం విజేందర్ రెడ్డి ఇటీవల మృతి చెందగా, ఆదివారం దశ దిన కర్మ సందర్భంగా ఆయన వారి స్వగృహానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి శృతి రెడ్డిని పరామర్శించారు. వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు నర్సింగ శ్రీనివాస్ యాదవ్, బొడ్డుపల్లి ధీరజ్ సుహాస్ తదితరులు ఉన్నారు.

## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### కేంద్రాల్లోనే రైతులకు వెంటనే ధాన్యం రశీదులు..
### 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ..
### సన్నవడ్లకు బోనస్ చెల్లింపు..
### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 24 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలం రంగాపూర్, దేవునిపల్లి గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు..ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణా రావు గారు మాట్లాడుతూ...కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రాల్లో రైతులకు రశీదులు ఇస్తున్నామని తెలిపారు. రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ 5 రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులెవరు అధైర్యపడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందని హామీ ఇచ్చారు. రానున్న యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేఇస్తామని చెప్పారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్, మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, , మాజీ సర్పంచులు, గంట రమేష్, కలబోయిన మహేందర్,,కౌన్సిలర్లు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొక్కల సంతోష్, అశోక్, నరేందర్, సరయూ, సతీష్,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సభను అడ్డుకుంటాం

### గిరిజన రైతులకు బేడీలు వేసిన చరిత్ర భారాస దిదలగచర్ల గిరిజన ఆడబిడ్డలతో కేటీఆర్ ఢిల్లీలో రాజకీయం చేస్తున్నారు.

### భానోత్ రవికుమార్ నాయక్ ని హత్య సంఘటనపై విచారణ జరిపించాలి...గిరిజన శక్తి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్ చౌహాన్

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 24.**



గిరిజనుల ద్రోహి భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మానుకోట మహా ధర్నాకు రావడానికి అడ్డుకొని తీరుతామని గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కోర్టుదుట గల అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులను కేంద్ర బిందువుగా చేసుకొని బిఆర్ఎస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాలు పొందాలని. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కుట్ర చేస్తుందని.గిరిజనులు బీఆర్ఎస్ నాయకులు మాటలను నమ్మి మోసపోవద్దని కేటీఆర్ కుట్రలకు బలి కావద్దని. గతంలో ఖమ్మంలో మిర్చి పండించుకున్న గిరిజన రైతులు ధర పెంచమన్నదుకు బేడిలేసి జైలుకు పంపిన చరిత్ర ఈ బీఆర్ఎస్ పార్టీదని,బిఆర్ఎస్ పార్టీ గిరిజనుల తండాలకు వచ్చి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. గిరిజనుల పేరుమీద పట్నం నరేందర్ రెడ్డి తన అనుచరులు సురేష్ లాంటి వ్యక్తులు అనేకమంది గుండాలను తీసుకువచ్చి జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద దాడి చేసే ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కుట్రలో భాగంగా ఎన్నో ప్రయత్నాలు చేయడం జరిగిందని, కానీ పేద అమాయక గిరిజనుల జీవితాలతో చెలగాటమాడుతూ రాజకీయం చేస్తున్నారని,వాటి మీద సమగ్రమైన దర్యాప్తు చేసి తక్షణమే కేటీఆర్ ను అరెస్టు చేయాలని డాక్టర్ వెంకటేష్ చౌహాన్ డిమాండ్ చేయడం చేశారు. అలాగే గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గిరిజనులకు అత్యంత అన్యాయం జరిగిందని. ఈరోజు గిరిజనులపై బిఆర్ఎస్ పార్టీ పోడు భూములు చేసుకున్న గిరిజనులపై ఎన్నో కేసులు పెట్టింది బిఆర్ఎస్ పార్టీ అని వారి మాటలను గిరిజన సమాజం నమ్మదని ధ్వజమెత్తారు. మహబూబాబాద్ పురపాలక సంఘ వార్డ్ కౌన్సిలర్ రవికుమార్ నాయక్ హత్య బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే జరిగిందని, హత్యకు సూత్రధారులైన వారిని కాపాడింది నాటి ప్రభుత్వమేనని, సరైన విచారణ జరిపిస్తే అసలైన దోషులకు శిక్ష పడి రవి కుటుంబానికి న్యాయం జరిగేది అన్నారు. ఈ సమావేశంలో గిరిజన శక్తి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ నరేందర్ పవార్. ఉపాధ్యక్షుడు రవి నాయక్. రాష్ట్ర కార్యదర్శి శివా నాయక్.. మౌబాద్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ కురవి మండల అధ్యక్షుడు రమేష్ నాయక్.ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు సిద్దు నాయక్. వినోద్ మంగీలాల్ శీను నాయక్ వాసు నాయక్.విజయ్ .నవీన్ .సతీష్ సురేందర్ నాయక్. వీరన్న. నరేశ్.రాష్ట్ర కమిటీ నాయకులు.గిరిజన శక్తి రాష్ట్ర, ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి

**పెద్ద పల్లి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**




**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 24 అక్షరం న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు... ఆదివారం పెద్దపల్లి పట్టణంలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు... పెద్దపల్లి పట్టణానికి విచ్చేసిన నరేందర్ రెడ్డి కి స్థానిక యువతభారీ ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు.. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి దఫా ఓటరు నమోదు ప్రక్రియ ముగిసిందని... ఓటరు నమోదు చేసుకో లేకపోయినా పట్టభద్రుల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని నిన్నటి నుండి డిసెంబర్ 09 వరకు అవకాశం కల్పించిందని .. ప్రతి ఒక్క పట్టభద్రుడు విధిగా తమ ఓటును నమోదు చేసుకొని... పట్టభద్రుల సంక్షేమానికి , ఉద్యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక విద్యావేత్తగా నిస్వార్థంగా సేవ చేయడానికి తనకు భారీ మెజారిటీతో గెలిపించాలనికోరారు.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు... ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న హెల్త్ కార్డు తో పాటు మినిమం బేసిక్స్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమాన్యాలు నిధులు విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్న లా ముందుండి నిధుల విడుదలకు సహకరిస్తానని వెల్లడించారు... హైకోర్టు రద్దు చేసిన 4,000 మంది కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు... నిరుద్యోగుల సమస్యల నిర్మూలించేందుకు ఒక సదుద్దేశంతో పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..

## తల్లాడలో ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ...

**అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం కి భారీగా హాజరైన స్వాములు, భక్తులు..**

**తల్లాడ లో అయ్యప్ప స్వామి కి ఘనంగా పంచ అమృతలతో అభిషేకం నిర్వహించిన స్వాములు...**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)**

తల్లాడ లో శనివారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం గనముగా జరిగింది.బొడ్డు. మల్లయ్య గురు స్వామి 18 సార్లు మాల వేసిన సందర్భంగా 18 వ పడి సందర్భంగా ఆ స్వామి అయ్యప్ప పడి పూజ కార్యక్రమం ని



ఏర్పాటు చేశారు. పడి పూజ కి శర్మ గురుస్వామి చే భజన పాటలతో సభ ప్రంగాణం అంతా మరి మోగింది. శబరిమల వెళ్ళలేని వారికి అయ్యప్ప స్వామి అభిషేకం చేసే కార్యక్రమం శబరిమల ఏలా చేస్తారో ఆ విధంగా కన్నుల పండుగ గా తల్లాడ లో అయ్యప్ప కి అభిషేకం చేసి భక్తులకు చూపించడం జరిగింది. పడి పూజ కార్యక్రమం కి ముందుగా అయ్యప్ప స్వామి ని ముందుగా స్వామి వారిని పల్లకిలో ఊరేగింపు గా మహిళాలు కోలాటం తో స్వామి వారికి స్వాగతం పలుకుతూ గ్రామం అంతా తిరగడం జరిగింది.అర్చకులు మణికంఠ శర్మ అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం చేయడం జరిగింది.సభ ప్రంగాణం అంతా భారీగా అయ్యప్ప భకులతో పడి పూజ జరిగింది.భజన అనంతరం 18 వ పడి నిర్వహి%శీ%చిన బొడ్డు. మల్లయ్య గురు స్వామి ని స్వాములు,గనముగా సన్మానం చేయడం జరిగింది. తధానంతరం భక్తులకి తీర్ధ ప్రసాదలు ప్రసాద%శీ%, అందజేశారు.ఈ కార్యక్రమం లో గురు స్వాములు ఈలప్రోలు. లాలయ్య, వేమిరెడ్డి. క్రిష్ణ రెడ్డి, పొన్నేం. శ్రీకాంత్, కొమ్మినేని. రామయ్య, భూక్యా. బాలయ్య, బొడ్డు. శ్రీను, సత్యం,బసవయ్య, వెంకట్, దూపాటి.భద్ర రాజు, నరేష్ రాజు, రామక్రిష్ణ,గ్రామ పెద్దలు పెరిక. నాగేశ్వరావు (చిన్నబ్బాయి ), దగ్గుల. శ్రీనివాస రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి కృషి చేస్తాం.

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రా గో గోవు**

**రూ.2.11 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**



**పెద్దపల్లి టౌన్ నవంబరు 24 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 15,16,17, 18 వార్డులల్లో రూ. 2.11 కోట్ల టియుఎఫ్ ఐడిసి నిధులతో చేపట్టే సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల పనులను స్థానిక నాయకులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నేతేట్ల కొమురయ్య, రాజం మహంత, కోలిపాక సంధ్య చిరంజీవి, కోలిపాక శ్రీనివాస్, నూగ్గిళ్ల మల్లయ్య,భూతగడ్డ సంపత్, సయ్యద్ మసర్త్,సుభాష్ , శ్రీమాన్, తోట శంకర్, గంగుల వెంకటేష్, నామాని శ్రీనివాస్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో పెద్దపల్లి పట్టణ సుందరీకరణకు మోక్షం

**శరవేగంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**పట్టణ ప్రజలందరికీ మంచినీటి సమస్య లేకుండా చేస్తాం..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 24 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి 15,16,17 మరియు 18 వ వార్డులల్లో టియుఎఫ్ఐడిసి నిధులు 2 కోట్ల 11లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణాలు చేపట్టే సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలకు స్థానిక కౌన్సిలర్లతో మరియు నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు ఆదివారం రోజున ఎమ్మెల్యే విజయరమణరావు ఈ కార్యక్రమానికి వచ్చేసిన ఎమ్మెల్యేను కొలిపాక చిరంజీవి పూల మాలతో ఘనంగా సన్మానించారు అనంతరం పలు వార్డుల ప్రజలు నాయకులు ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు నేతేట్ల కొమురయ్య రాజం మహంత కోలిపాక సంధ్య చిరంజీవి కోలిపాక శ్రీనివాస్ నాంసాని శ్రీనివాస్ తోట శంకర్ ఫణీంద్ర భూపతి నూగ్గిళ్ల మల్లయ్య భూతగడ్డ సంపత్ తూముల సుభాష్ సయ్యద్ మస్రత్ బొడ్డుపల్లి శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం..



**ఖమ్మం/వైరా నవంబర్ 24 (అక్షరంన్యూస్)**

వైరా గాంధీ చౌక్ లో తెలంగాణ ఉద్యమకారులు సమావేశం నిర్వహించారు. మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాదినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆకాంక్షలతో 2001 సంవత్సరం నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోం ఏర్పాటు చేసామని ఆదివారం ఫోరం ఆధ్వర్యంలో కార్యచరణ గురించి చర్చించామని తెలిపారు. వైరా మండలంలో మండల కమిటీ గ్రామ పట్టణ కమిటీల తో పాటు వైరా నియోజవర్గ స్థాయి నూతన అధ్యక్షులు కూడా ఎన్నుకుంటామని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా టీయూఎఫ్ అధ్యక్షులు పసుపులేటి వాసరయ్య ఆధ్వర్యంలో ఈనెల 27వ తారీకు నుండి ఉద్యమకారుల పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడ వరకు సాగే యాత్రను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల విషయంలో ఇచ్చిన వాగ్దానం నెరవేర్చాలని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగంటి హుస్సేన్, దొంతు నరసింహ, రావు, భూక్య వెంకన్న, కన్నెగంటి వెంకటేశ్వర్లు, రాయి హుస్సేన్, చింతపల్లి జయరాజు, ఏపూరి గోపాలరావు, బచ్చు రమణ, పాశం శ్యాం కుమార్, ఎర్రమల కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కురుమల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుంది ...

**యాదవ వన సమారాధన కార్యక్రమంలో**

**ప్రభుత్వ విప్ భీర్ల ఐలయ్య, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అయినవోలు రమేష్ యాదవ్...**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)**



యాదవ, కురుమల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందని, కాంగ్రెస్ పార్టీకివెన్నుదన్నుగా గొల్ల కురుమలు నిలిచారని, బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి, మరియు ఖమ్మం జిల్లా నుండి మేకల మల్లిబాబు యాదవ్ కు కార్పొరేషన్ ఛైర్మన్ ఇవ్వాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. మరియు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో గొల్ల కురుమలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యాదవ కురుమల వనసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. వేలాదిమంది గొల్ల కురుమ సోదర సోదరీమణులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీర్ల ఐలయ్య మరియు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన గొల్ల కురుమలకు రాజకీయంగా ప్రాతినిధ్యం కలగడం లేదని, ఎంతో ఘన చరిత్ర కలిగిన కురుమ యాదవులను నిర్లక్ష్యం చేస్తే గత ప్రభుత్వానికి జరిగిన గతే పడుతుందని, అతి తక్కువజనాభా కలిగినఅగ్రవర్ణాల వారుపదవులు అనుభవిస్తున్నారని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోతమకు ప్రాతినిధ్యం కలిగించాలనిఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో యాదవులు దేశ రాజకీయాల్ని ప్రభావితం చేస్తున్నారని ఇక్కడ అంతకంటే ఎక్కువ జనాభా ఉన్నప్పటికీ మనం ప్రభావితం చేయలేకపోతున్నామని. ఆవేదన వ్యక్తం చేశారు.పతి ఒక్క గొల్ల కురుమ పార్టీలకతీతంగా, రాజకీయాలకితీతంగా ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ ఛైర్మన్ సంపత్, సంగె%శీ% రెడ్డి సుందర్ రాజు,గొర్ల యశ్వంత్ యాదవ్, పుచ్చకాయల వీరభద్రం దుబాకుల శ్రీనివాస్, దుబాకుల వెంకటేశ్వర్లు, లోడిగ వెంకన్న, గంగదేవుల లోకేష్, వాకదాని పుల్లారావు, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, తెల్లబోయిన రమణ, బమ్మిడి శ్రీనివాస్, బండారు ప్రభాకర్, సత్తి వెంకన్న, పొదిల సతీష్,కనక బండి విజయలక్ష్మి, ఎనుముల రుక్మిణి,కృష్ణవేణి, గుమ్మ సైదులు మరియు తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మరోసారి భంగపాటు

**బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 24 అక్షరం న్యూస్**



కర్ణాటకలో 5 గ్యారెంటీలు తెలంగాణలో 6 గ్యారెంటీలు అని ఆశ పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి హర్యానాలో ఇప్పుడు మహారాష్ట్ర ఎన్నికల్లో బొక్క బోర్లా పడిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు తెలంగాణ కర్ణాటక తరహాలో 7 గ్యారెంటీ హామీలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టారని ఎద్దేవా చేశారు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు ప్రచారాలను ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీకి మరోసారి భంగపాటు తప్పలేదని విమర్శించారు తెలంగాణ కర్ణాటకలో గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ పాలనను మరాఠా ప్రజలు గమనించారని వారు చాలా తెలివైన వారని కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు అలాగే జార?ండ్ ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కు శుభాకాంక్షలు తెలిపారు బీజేపీ పార్టీ హేమంత్ సోరెన్ పై అక్రమ కేసులు పెట్టిందని జార?ండ్ ప్రజలు దీన్ని గమనించిన ఎన్నికల్లో బీజేపీని ఓడించారని ఆయన చెప్పారు కాంగ్రెస్ అంటేనే లాబింగ్ లు సొంత పనులు పైరవీలు సొంత ఎజెండా నాయకుల అభివృద్ధి ఒక రాష్ట్రంలో ఎన్నికలు ఎన్నికలైతే అక్కడ ఫండ్ పంపడం ప్రజల అభివృద్ధి పై ఎన్నడూ దృష్టి సాధించని పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అబద్ధపు వాగ్దానాలు మోసపూరిత మాటలు ఇవి కాంగ్రెస్ పార్టీ పాలన అని అన్నారు రానున్న రోజుల్లో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో ప్రజలు నిలదీసే సమయం ఎంతో దూరం లేదని కొప్పుల ఈశ్వర్ అన్నారు

## నేడే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం /తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)



నేడు మధిర పట్టణములో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నేడు మధిర పట్టణం మునిసిపల్ రోడ్ లోని వర్తక సంఘ భవనంలో జయ జయహే ప్రజా పాలన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా చే సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం 6 గంటల నుండి నిర్వహించనున్నట్లు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి .....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,
- జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలి..
- నగర పాలక సంస్థ ఆదాయం పెంచేందుకు ప్రయత్నించాలి..
- వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ 15 డివిజన్ లో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెలుగుమట్ల అర్బన్ పార్కు రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వెలుగుమట్ల అర్బన్ పార్కుకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం నాణ్యతతో ఉగాది నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో వెలుగుమట్ల అర్బన్ పార్కు కు వచ్చి కొంత సమయం ప్రశాంతంగా గడిపే విధంగా దీనిని అభివృద్ధి చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ స్థలం ఎక్కడి వరకు ఉందో సర్వే చేసి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. ఖమ్మం నగర సమీప స్థలంలో మనకు అద్భుతమైన వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఉండటం మన అదృష్టమని, ఖాళీ స్థలంలో అర్బన్ పార్క్ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రతిపాదనలు తయారుచేసి అందించాలని మంత్రి ఆదేశించారు.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించి వారి నుంచి ఫీజులు వసూలు చేయాలని, మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చాలని మంత్రి తెలిపారు. నగరంలో పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. హోర్డింగులు ద్వారా మరింత ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీవీపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదర్శ వివాహం

**జంట వివాహాన్ని సంఘం తమ బాధ్యతగా నిర్వహించడం అభినందనీయం టీవీపీఎస్ అధ్యక్షులు: సతీష్ గుండపనేని**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.24/ అక్షరం న్యూస్ :వివాహం అంటే హంగుఆర్భాటాలు కాదు, ప్రేమ ఆప్యాయతలతో కూడుకున్నదని వారి మనసులు గ్రహించి పెద్దలు వివాహాలు జరిపిస్తే ఆ జంటలు జీవితాంతం సుఖంగా జీవిస్తాయని టీవీపీఎస్ అధ్యక్షులు సతీష్ గుండపనేని అన్నారు. తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం దివ్యాంగురాలైన శారద ను సకలాంగుడైన సీతారాములు వివాహం చేసుకోవడానికి ముందుకు వచ్చినందున వారి వివాహమును తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టివిపిఎస్) ఆధ్వర్యంలో స్థానిక రైటర్ బస్తి పెద్దమ్మ తల్లి ఆలయంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించినారు ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ తమ సంఘం స్థాపించిన నాటి నుంచి అనేక రకాలుగా దివ్యాంగులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని, అందులో భాగంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఈ జంట వివాహాన్ని సంఘం తమ బాధ్యతగా నిర్వహించడం తమకు ఆనందంగా ఉందని తెలిపారు. 2014 నుంచి ఇప్పటివరకు పది సంవత్సరాల్లో సుమారు 15 వివాహకులు జరిపించడం జరిగిందని తెలిపారు. ఈ వివాహానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వివాహ జంటను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్ కే సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు దస్తగిరి, మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, లయన్ జయరాం టీవీపీఎస్ ఉపాధ్యక్షులు ఖాదర్ బాబా, దివ్యాంగ ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్షులు జగ్గు దాసు, సంఘ లీగల్ అడ్వైజర్ అరికాల రవికుమార్, ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్ కుమార్, రాము, కళా బాబు రెడ్డి, సాయిబాబా, నయీమ్, కాటి నాగేశ్వరరావు, రమణయ్య తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## సర్వే డేటా ఎంట్రీ కీలకం..... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు



డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి..

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి..

ఖమ్మం /తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకున్నదని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జార?ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి కాబట్టి వారికి ఫోన్ చేసి అందుబాటులో ఉండమని కోరి,

సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను నమోదు చేసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని తెలిపారు.

వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, పాఠశాలలో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించినట్లు, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో 5 లక్షల 68 వేల 493 ఇండ్లను సర్వే కోసం గుర్తించామని, నవంబర్ 23 నాటికి మొత్తం 4 లక్షల 78 వేల 868 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఖమ్మంలో 59.50 శాతం, పాలేరు లో 93.64 శాతం, మధిరలో 94.41 శాతం, వైరా లో 96.98 శాతం, సత్తుపల్లి లో 98.09 శాతం, జిల్లా వ్యాప్తంగా 84.23 శాతం సర్వేపూర్తయిందని కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన ఆపరేటర్లను గుర్తించామని, పక్కాగా డేటా ఎంట్రీ నమోదు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటిస్తున్నామని అన్నారు.

## రాంబాబు భౌతికాయానికి ని వాళ్ళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ )నవంబర్ 24 : మండలంలోని గబ్బేట గ్రామంలో బీఅర్ఎస్ నాయకులు రంగు రాంబాబు మృతి చెందగా స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గబ్బేట లోని రాంబాబు ఇంటికి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి,కుటుంబసభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## నేడు కొత్తగూడెంకు రాష్ట్ర మంత్రి తుమ్మల

**కూనంనేనితో కలిసి రూ.1.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రూ.4కోట్లతో నిర్మించిన గ్రంధాలయ భవనం ప్రారంభోత్సవం**





భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.24/ అక్షరం న్యూస్ : రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం కొత్తగూడెంలో పర్యటించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి చుంచుపల్లి మండలం నందతాండ నుంచి హౌసింగ్ బోర్డు కాలనీ, రాందాస్ తండా, బంజారా కాలనీ మీదుగా వికలాంగుల కాలనీవరకు రూ.1.50కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు ఉదయం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం రూ.4కోట్లతో నిర్మించిన నూతన జిల్లా గ్రంథాలయాన్ని వారి ప్రారంభించనున్నారు. అనంతరం పలు ప్రైవేటీ కార్యక్రమాల్లో వారు పాల్గొననున్నారు.

## డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలి



సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలి జిల్లా కలెక్టర్ : జితేష్ వి.పాటిల్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.24/ అక్షరం న్యూస్బీ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేజ్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, డిపిఓ చంద్రమౌళి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తాసిల్దార్ లు, డిప్యూటీ తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ వోలు మరియు ఎంసీలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను అత్యంత జాగ్రత్తగా ఈనెల 29వ తారీకు లోపు ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తాసిల్దారులందరూ తప్పనిసరిగా రేపు సాయంత్రం లోపు ఇంకా పూర్తికాని గృహాల సర్వేను తప్పకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి చేసిన సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేసినందుకు గాను ఒక్కో డేటా ఎంట్రీ కి ప్రభుత్వం 7 రూపాయలు చొప్పున చెల్లించాలని నిర్ణయించింది. డేటా ఎంట్రీ ప్రక్రియను ఈ 5 పని దినాలలో పూర్తి చేయు విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని, రెండు షిఫ్టులో డేటా ఎంట్రీ ప్రక్రియ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మరియు రెండవ షిఫ్ట్ 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. దానికి అవసరమైన కంప్యూటర్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట కంప్యూటర్ లను 5 రోజులకు అద్దెకు తెచ్చి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ కోసం తాసిల్దార్లు తమ మండలాల్లో లేదా పక్క మండల లోని కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల ల్యాబ్ లను ఉపయోగించుకోవచ్చు అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సర్వే పత్రాలను భద్రంగా భద్ర పరచాలన్నారు. సర్వే పత్రాల భద్రత విషయంలో సూపర్వైజర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా సర్వేకు సంబంధించిన వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలన్నారు.డేటా ఎంట్రీ చేయడంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు అత్యంత కీలకంగా వ్యవహరించాలన్నారు. కుటుంబాల వివరాలు అంశాలవారీగా ప్రత్యేక ఫార్మేట్లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అంశాల వారిగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆన్లైన్లో నమోదు చేయాల్సిన బాధ్యత ఆపరేటర్లపై ఉందన్నారు. ఒక ఆపరేటర్ కు నిర్దేశించింది న కుటుంబాల సంఖ్య ఆధారంగా ఆన్లైన్లో వారి వివరాలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయాలన్నారు. వివరాలు ఆన్లైన్ నమోదు ప్రక్రియను సూపర్వైజర్లు ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. డేటా ఎంట్రీ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## సమ సమాజ స్థాపన కోసం పోరాడిన బ్రాహ్మణ ప్రముఖులు



బ్రాహ్మణుల కార్తీక మాస సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే: కూనంనేని

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.24/ అక్షరం న్యూస్ బీ బ్రాహ్మణుల కార్తీక మాస సమారాధన రైటర్ బస్తి లోని గణేష్ టెంపుల్ ఆవరణలో జరిగినది. ముఖ్య అతిథి గా విచ్చేసిన గౌరవ శాసన సభ్యులు శ్రీ సాంబశివరావు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణలెప్పుడూ సమాజహితమే కోరుకుంటారని, సమ సమాజ స్థాపన కోసం పోరాడిన బ్రాహ్మణ ప్రముఖుల ను ఈ సందర్భంగా గుర్తుచేశారు. సర్వదేవభట్ల, పర్సా, మంచికంటి, శేషగిరావు, విఠల్ రావు, నర్సింహారావు గార్ల త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో బాగా వెనుకబడిన సామాజిక వర్గాల లో బ్రాహ్మణులు కూడా ఉన్నారని, వారిలో పేదవారికి తాను అండగా ఉంటానని హామి ఇచ్చారు. స్థలం ఉన్న పేదవారికి ఇల్లు కట్టుకోవడంలో ప్రభుత్వ సాయం లభించేట్లు ప్రయత్నం చేస్తానని సభ్యుల హర్షధ్వానాల మధ్య హామి ఇచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా మాట్లాడుతూ సమ సమాజం కోరుకునే బ్రాహ్మణ సామాజిక వర్గానికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. తదనంతరం బ్రాహ్మణ సమాఖ్య నూతన కార్యవర్గ ప్రతినిధులు శాసన సభ్యులు సాంబశివరావు ని సత్కరించారు.

## ఏఆర్ కానిస్టేబుల్ కు సన్మానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 24/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండలంలోని హా జీపూర్ కట్టకిందతండాకు చెందిన యువతి మాలోత్ రేఖ ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగం పొంది ట్రైనింగ్ పూర్తి చేసుకొని గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పా ర్టీ మండల అధ్యక్షుడుకురుమసాయిబాబా రేఖతోపాటు ఆమెతల్లిదండ్రులనుమర్యాద పూర్వకంగాకలిసిసన్మానించారుఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలలో ఉన్నయువతియువకులుఆమెను ఆదర్శం గాతీసుకొనిచదువులోరాణించి ఉద్యోగాలు సాధించాలన్నారుమాలోత్ రేఖ భవిష్యత్తు లోఉన్నత స్థానాలకుఎదగాలని ఉద్యోగ వృ త్తిలోఉత్తమఉద్యోగిగారాణించాలని ఆకాం క్షించారుఆయన వెంట కాంగ్రెస్ పార్టీనాయ కులుతండావాసులు తదితరులు ఉన్నారు

## ఏ ఒక్కరు కంటి సమస్యలతో బాధపడకూడదు శంకర్



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 24 (అక్షరం న్యూస్)

కంటి సమస్యలతో ఏ ఒక్కరు బాధపడకూడదని ఆలోచనతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ ఎంపీటీసీ బోడకుంటి శంకర్ అన్నారు

ఓదెలలో ని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో లయన్స్ క్లబ్ విజన్ కేరి వ్యవస్థాపక అధ్యక్షుడు నేత్ర వైద్య నిపుణులు లయన్ పూదరి దత్త గౌడ్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు వైద్య శిబిరానికి భారీ ఎత్తున ప్రజలు హాజరై కంటి సమస్యలను పరీక్ష చేసుకున్నారు ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి బోడకుంటి శంకర్ మాట్లాడుతూ గ్రామంలో చాలామంది కంటి సమస్యలతో బాధపడుతున్నారని ఏ ఒక్కరు కంటి సమస్యలతో బాధపడకూడదు అని ఆలోచనతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దానికి మిత్రుడు దత్త గౌడ్ సహకారంతో దాదాపు 250 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని అందులో 52 మందికి కంటిలో పొరలు ఉన్నాయని త్వరలోనే వారికి చలిమెడ ఆనందరావు ఆస్పత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు చేపిస్తామని అన్నారు అదేవిధంగా గ్రామంలో ఇంకా ఎవరైనా ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకువస్తే వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో నేత్ర వైద్య సహాయకులు లగిసెట్టి వంశీ డాక్టర్ సర్వర్ తోపాటు ప్రజలు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే పై టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు ఫిర్యాదు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 24/అక్షరంన్యూస్:ఎమ్మెల్యే మదన్మోహన్ రావు పై ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది వారం హైదరాబాద్ లోనిగాంధీభవన్ లో టీ పీసీసీచీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు గత 20 ఏళ్లుగా పార్టీకి పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీ నియర్ నాయకులను కార్యకర్తలను ఎమ్మెల్యే కనీసంగుర్తించడంలేదని ఆవేదనతో ఎ వరైనాప్రశ్నిస్తే గుండాగిరి చేస్తూ దూషిస్తున్నారని ఆరోపిస్తూ లఖితపూర్వకంగా ఫి ర్యాదుచేశారు పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తిం పుఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుండి వచ్చి న వారికి ప్రాధాన్యత ఇస్తూ వారికి పదవుల నుకట్టబెడుతున్నారని ఆరోపించారు అనం తరం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దీనిపై త్వరలోనే విచారణ చేపడతామని పార్టీ నాయకులు కార్యకర్త లు నిరాశ చెందవద్దని పార్టీలో కష్టపడ్డ వా రికి తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపా రు ఆయామండలాల సీనియర్ ముఖ్య నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలి డిఎస్పీ : చంద్రభాను



ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

భద్రాద్రి జిల్లా /ఇల్లందు/ నవంబర్.24/ అక్షరం న్యూస్ బీ పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని ఇల్లందు డిఎస్పీ చంద్రభాను సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలోని అయిత ఫంక్షన్ హాలు నందు సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు మరియు సిబ్బందికి మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈసిజీ, గైనకాలజీ, బీపి, షుగర్, దంత సమస్యలు, కళ్ళ పరీక్షలు, ఆర్థోపెడిక్, యురాలాజీ, ఫిజియోతెరపి, గుండె సంభంధిత పరీక్షలు మరియు రక్త పరీక్షలు చేసే విధంగా నిపుణులైన వైద్యులు చేత ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఇల్లందు డిఎస్పి చంద్రభాను తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో భర్తీ అయినప్పుడు కఠినమైన శిక్షణతో, పూర్తి శారీరక సామర్థ్యంతో, ఆరోగ్యంగా శిక్షణా కేంద్రాల నుండి ప్రజలకు సేవలు అందించడానికి బయటకు రావడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత విధులలో చేరినప్పటి నుండి నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుంది అన్నారు. చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని, అందుమూలంగా పోలీసు అధికారులు మరియు సిబ్బంది యొక్క ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ, తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా డీఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సిఐ సత్యనారాయణ, సీఐ టేకులపల్లి సురేష్, గుండాల సీఐ రవీందర్, ఎస్సైలు రతీష్, రాజమౌళి, శ్రీకాంత్, నాగుల్ మీరా, సూర్య మరియు పట్టణంలోని ప్రముఖ వైద్యులయిన హర్షవర్ధన్, రవి తేజస్వి, సాయి చరిష్మ, రామ్ నివాస్, అశోక్ కుమార్ లు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మఆలయంలో మాజీ జెడ్పిటిసి ఉష గౌడ్ ప్రత్యేకపూజలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 24/అక్షరంన్యూస్:మెదక్ నల్లపోచమ్మ ఆల యంలో ఆదివారం మాజీ జెడ్పీటీసీ ఉష గౌడ్ మళ్లీ ఎల్లారెడ్డి మండలానికి జెడ్పీటీ సీగా ఎన్నిక కావాలని అతని స్నేహితులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉష గౌడ్ ప్రజల సమస్యలనుఅర్థంచేసుకుని వాటి ప రిష్కారానికిచేసినకృషినిస్వార్థసేవ ఆయన ను ప్రజలహృదయాల్లో నిలిపాయనీ పేర్కొన్నారుఈకార్యక్రమంలోరాజుఅరవింద్ గౌడ్ రంజిత్ మహేందర్ గౌడ్ బాలకిష్టగౌడ్ శ్రీధ ర్ గౌడ్ జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## వన సమారాధన యాదవ మహెూత్సవంలో డాక్టర్ గంగాదేవుల లోకేష్ యాదవ్ కి ఘన సన్మానం..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా యాదవ బంధుమిత్రుల వన సమారాధన మహెూత్సవ సభ వేదికపై ముఖ్య అతిథిగా వచ్చిన ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ .బీర్ల ఐలయ్య, చిలకల వెంకట నరసయ్య యాదవ్ , .చిత్తారు సింహాద్రి యాదవ్ , మేకల మల్లి బాబు యాదవ్ వారి చేతుల మీదగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ విద్యార్థి జేఏసీ, డాక్టర్ గంగాదేవుల లోకేష్ యాదవ్" ని జిల్లా యాదవ సంఘం నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ఎన్ సిసి దేశభక్తిని పెంచడంలో సామాజిక బాధ్యత వై శ్రీనివాస్



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 24(అక్షరం న్యూస్)

ఎన్.సి. సి. డే సందర్భంగా జాతీయ సేవా స్ఫూర్తి ప్రదర్శనఎన్. సి. సి , సి .టీ. ఓ,జి రవి ఆధ్వర్యంలో ఓదెల మండలంలోని పొత్కపల్లిజడ్ పి హెచ్ ఎస్ లో ఎన్ సి సి డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు వై శ్రీనివాస్ ఎన్ సి సి ని గురించి విద్యార్థులకు వివరించారు. భారతదేశంలో ఎన్ సి సి కి ఉన్న ముఖ్యమైన పాత్రను గుర్తుచేస్తూ, అది కేవలం శిక్షణ మాత్రమే కాకుండా, దేశ సేవకు సన్నద్ధమయ్యే ఒక గొప్ప అవకాశం అని అన్నారు ఎన్ సి సి వ్యక్తులు దేశభక్తిని పెంచడంలో, సామాజిక బాధ్యతను ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.వేడుకలలో భాగంగా ఎన్ సి సి కేడెట్లు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాన్ని చేపట్టారు. తాము నివసిస్తున్న ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం ద్వారా సమాజానికి పాఠం చెబుతామని వారన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ చెట్లను నాటారు. ఈ కార్యక్రమం పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా, మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించే సంకల్పాన్ని వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా కేడెట్లు స్వయంగా తామిచ్చే సేవల పట్ల గర్వభావాన్ని వ్యక్తం చేస్తూ, తమ లక్ష్యాలను మరింత స్పష్టంగా చేసుకున్నారు. ఉపాధ్యాయులు, స్థానికుల ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం మరింత విజయవంతమైంది.యువత దేశ భవిష్యత్తుకు ఆదర్శంగా ఉండాలి అని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సామాజిక స్పృహను పెంపొందించడంలో ఎంతో తోడ్పడతాయని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి భద్రయ్య ,జైపాల్ రెడ్డి, రామకృష్ణ, రమేష్, ఎన్ శ్రీనివాస్, టి రవీందర్, హరికృష్ణ ,రఘుపతి, అమృత కిషోర్, ఈ శ్రీనివాస్,సంజీవ్, పద్మావతి, సృజన, సి ఆర్ పి లు రాజేందర్, తిరుపతి, ఆఫీస్ సబార్డినేట్ శంకరయ్య, రాజనర్స్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ డీ సీ సీ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



శంకరపట్నం/ కరీంనగర్/ నవంబర్ 24/అక్షరం న్యూస్..

ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ డీ సీ సీ చైర్మన్ కల్వకుంట్ల హనుమంతరావు ఇటీవల మృతి చెందారు. ఆదివారం హనుమంతరావు చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ప్రభుత్వపరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సుడ చైర్మన్ కొమ్మటి రెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్, ఆకారపు భాస్కర్ రెడ్డి,రాచకొండ (ఎస్విజి గ్రానైట్) తిరుపతి గౌడ్, మహేందర్ గౌడ్,సత్యనారాయణ గౌడ్, వాహజోద్దీన్, భగవాన్, సీనియర్ జర్నలిస్ట్ తాళ్ల పెల్లి సాగర్ లు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక నూతన సంఘం ఎన్నిక



శంకరపట్నం/ కరీంనగర్/నవంబర్ 24/ అక్షరం న్యూస్..

ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో నూతన కార్మిక సంఘం ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా నూనె రమేష్,కార్యదర్శిగా రేగుల కుమార్,కోశాధికారిగా పల్లె రమేష్, కార్యవర్గ సభ్యులుగా అల్ల ధనుంజయ, పొన్నాల లక్ష్మణ్, మంద చంద్రమౌళి,బండారి భాస్కర్,కొలిపాక రామలింగం,నూనె ఐలయ్య,నూనె సదయ్య,రేగల రాజయ్య,బండి చంద్రయ్య,కొలిపాక శంకర్, సుద్దాల చంద్రయ్య,నూనె సమ్మయ్య లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ నూతనంగా అధ్యక్ష కోశాధికారిగా సభ్యులుగా ఎన్నికైన కార్మిక సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక సంఘానికి కార్మికులు కలిసికట్టుగా పనిచేసి సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.

## బైక్ ను ఢీ కొట్టిన కారు అయ్యప్ప భక్తుడి దుర్మరణం



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 24 / అక్షరం న్యూస్

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఇందూర్ విజయేందర్ రెడ్డి సోదరుడు ఇందూర్ శ్రీనివాస్ రెడ్డి( స్వామి) కంకొల్ జాతీయ రహదారి వాక్సన్ బిజినెస్ స్కూల్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ఏరియా ఆస్పత్రికి చేరుకుని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకొని అనంతరం వారి కుటుంబసభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు





సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 24 / అక్షరం న్యూస్

కక్కర్ వాడ సిద్దాపూర్ శివర్ మధ్యలో రైతులకు ఇబ్బంది కరంగా మారిన కరెంట్ తీగలు విద్యుత్ వైర్లు యమ పాశాలుగా మారుతున్నాయి. అన్నం పెట్టే రైతన్నకు మృత్యు గండంగా తయారవుతున్నాయి. నియంత్రికలు ప్రాణాలు తీస్తున్నాయి. నిత్యం ఎక్కడో ఒక చోట విద్యుత్? ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వర్షాకాలంలో అయితే మరిన్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. పంట పొలాల్లో నుంచి వెళ్లే విద్యుత్ వైర్లు,చేతికందే ఎత్తులో ఉన్న తీగలు, పక్కనే ఉంటూ భయపెట్టే నియంత్రికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాల్లో విద్యుత్ ఘాతాలతో రైతులు తరచూ ప్రాణాలు కోల్పోతున్నా, చర్యలు చేపట్టాల్సిన సంబంధిత అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే ఇందుకు కారణం. దయచేసి వెంటనే ఉన్నతాధికారులు స్పందించి స్తంభాలు ఏర్పాటు చెయ్యాలని సుభాషరెడ్డి రవి సంగమేశ్వర్ రాజు సూరన్న అనే రైతులు కోరుతున్నారు.

## చలి గుప్పెట్లో తెలంగాణ గజగజ..!!



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 24 / అక్షరం న్యూస్

తెలంగాణలో గత కొన్ని రోజులుగా చలి తీవ్రత బాగా పెరిగింది. రోజంతా చలి గాలులు వీస్తున్నాయి. ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. రాష్ట్రంలోనే అత్యల్పంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ కు పడిపోయాయి.సంగారెడ్డి జిల్లా కోహిర్ లో కనిష్టంగా పది డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైతే, అసీఫాబాద్ జిల్లా సిర్పూర్లో 9.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇక ఏజెన్సీ ప్రాంతాలలో చలి తీవ్రత అధికంగా ఉంది. గ్రేటర్ హైదరాబాద్ లో సైతం కోల్డ్ వేవ్ కొనసాగుతున్నది. గ్రేటర్ ప్రజలు చలిపులి పంజా దెబ్బకు గజగజలాడుతున్నారు.మొత్తం మీద తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత అధికంగా ఉంది. దీంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. జ్వరం, జలుబు, దగ్గుతో బాధపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. వాతావరణ శాఖ సమాచారం మేరకు మరో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటమే కాకుండా ఉష్ణోగ్రతలు మరింత పతనమయ్యే అవకాశాలున్నాయి.

## నీలోఫర్ లో కిడ్నాప్ కర్నూల్ లో ప్రత్యక్షం



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 24 / అక్షరం న్యూస్

రెడ్ హిల్స్ నిలోఫర్ ఆసుపత్రి నుంచి నెల రోజుల వయసున్న శిశువు(బాబు) కిడ్నాప్ అయ్యాడు. శిశువు తల్లి స్థానిక నాంపల్లి పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేసింది. జహీరాబాద్ శేఖాపూర్కు చెందిన గఫూర్, హసీనాబేగంలకు నెల రోజుల క్రితం బాబు పుట్టాడు. జాండీస్ రావడంతో స్థానిక డాక్టర్ల సూచన మేరకు 27 రోజుల క్రితం హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఎమర్జన్సీ వార్డులో చికిత్సను అందించిన వైద్యులు ఆ శిశువు ఆరోగ్యం కుదుటపడటంతో శనివారం డిశ్చార్జ్ చేశారు. మందులు రాసిస్తే.. సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో మందులు తీసుకోవడానికి ఆ శిశువు అమ్మమ్మ ఫార్మాసీ వద్ద లైన్లో నిలబడ్డారు. ఆ పసికందుతో కూర్చున్న తల్లి హసీనా వద్దకు వచ్చిన ఓ గుర్తు తెలియని మహిళ, తనకు తాను ఆసుపత్రిలో పని చేస్తానంటూ పరిచయం చేసుకుంది. ఇంతలో సంతకం పెట్టాలంటూ హసీనాను ఆమె తల్లి పిలవడంతో, అక్కడున్న మహిళ మీరు సంతకం పెట్టిరండి. మీ బాబును నేను ఎత్తుకొని కూర్చుంటానని చెప్పింది. ఆసుపత్రిలో పని చేసే మహిళే కదా.. నమ్మి ఆ శిశువును ఆమెకు ఇచ్చి.. సంతకం పెట్టి వచ్చేలోపే ఆ మహిళ శిశువును అపహరించింది. బాధిత తల్లి వెంటనే స్థానిక నాంపల్లి ఠాణాలో ఫిర్యాదు చేసింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, కాంగ్రెస్ నేత ఫిరోజ్ఖాన్లు ఠాణాకు వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సైఫాబాద్ ఏసీపీ సంజయ్కుమార్ పర్యవేక్షణలో నాంపల్లి ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఆ శిశువును వెతకడానికి నాలుగు బృందాలను రంగంలోకి దింపారు.

### ఆచూకీ లభ్యం

ఆసుపత్రి నుంచి కిడ్నాప్ అయిన శిశువు ఆచూకీ కర్నూలులో లభ్యమైంది. ఐదు గంటల్లో నాంపల్లి పోలీసులు ఈ కేసును ఛేదించారు. మహిళ ముందుగా ఆసుపత్రి నుంచి దాదాపు 3 కి.మీ ఆటోలో ప్రయాణించిన తర్వాత ఆమె తనకోసం ద్విచక్ర వాహనంపై ఎదురుచూస్తున్న వ్యక్తితో వెళ్లింది. అనంతరం ద్విచక్ర వాహనం దిగి మరో వాహనంలో ఆ శిశువును తీసుకొని వెళ్లిపోయింది. సీసీ ఫుటేజ్లో కనిపించిన ద్విచక్ర వాహనం నంబర్ ఆధారంగా దర్యాప్తు మొదలు పెట్టారు. వాహనంలో ఎక్కినప్పుడు ఆ వాహనాన్ని గుర్తించారు. మహిళ ప్రయాణించిన వాహనాన్ని గద్వాల పోలీసుల సహకారంతో కర్నూలు వద్ద పట్టుకున్నారు. ఇక్కడ ఆసక్తికరమైన విషయం వెలుగు చూసింది. నిలోఫర్ నుంచి ఎత్తుకెళ్లిన శిశువుతో పాటు ఆ కిడ్నాపర్లతో మరో శిశువు కూడా ఉంది. ఇది పిల్లలని ఎత్తుకెళ్లే మాఫియానా లేక ఆ కిడ్నాపర్లతో ఉన్న మరో శిశువు ఎవరనేది తెలియాల్సి ఉంది. అపహరించుకుపోయిన శిశువుతోపాటు ఆ కిడ్నాపర్లను నాంపల్లి పోలీసులు కర్నూలు నుంచి హైదరాబాద్కు తీసుకొస్తున్నారు.

## మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ కు ఘన స్వాగతం



సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / నవంబర్ 24 / అక్షరం న్యూస్

న్యాల్కల్ మండలంలోని గంగ్వర్ చౌరస్తా లో బీజేపీ గెలుపొందిన మహారాష్ట్ర విజయ మహోత్సవ కార్యక్రమనికి వెళ్ళి తిరిగి వస్తున్న జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ బిబి పాటిల్ గారికి స్వాగతం చేసి మహారాష్ట్ర లో 5స్థానాలు గెలుపునకు కృషి చేసిన సందర్భంగా న్యాల్ కల్ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ పూలమాల షాల్వతో సన్మానం చేసి స్వీట్ తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ విజయం కోసం మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదములు తెలియచేశారు రాబోవు తెలంగాణ లో కూడ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో మండలం ప్రధాన కార్యదర్శి మల్లేష్ గంగ్వర్ ఎస్ అరుణ్ కుమార్ చందు మల్లప్ప పాటిల్ సిద్ధారెడ్డి పాండు పటేల్ సాయి కుమార్ ఓనం రెడ్డి శరణప్ప తదితరులు ఉన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా బ్రెస్ట్ ప్రాక్టిసేస్ ఐడెంటిఫైడ్ స్కూల్ హేడ్స్ టీచర్స్ లో రేజింతల్ ప్రధానోపాధ్యాయురాలు



సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / నవంబర్ 24 / అక్షరం న్యూస్

ఎస్ఎల్ఏ ఎస్ సి ఈ ఆర్ టి తెలంగాణ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ ప్రాక్టిసేస్ ఐడెంటి ఫైడ్ స్కూల్ టీచర్స్ లో భాగంగా సంగారెడ్డి జిల్లా నుండి 14 పాఠశాలల ఉపాధ్యాయులను ఎంపిక చేయడం జరిగింది. సంగారెడ్డి జిల్లా నుండి ఎంపిక చేసిన 14 మందిలో న్యాల్ కల్ మండలం నుండి ప్రాథమిక పాఠశాల రేజింతల్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి. సఫీయ సుల్తానా ఏంపికైనారు. ప్రాథమిక పాఠశాల రేజింతల్ లో ఎన్నో విన్నూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ పాఠ్యాంశాలను నాటక రూపంలో వీడియో రూపంలో చేస్తూ విద్యార్థులకు ఆట పాటలతో చదువు నేర్పుతున్నారు. దీంట్లో భాగంగా నే వారి యొక్క విన్నూత్న బోధన పద్ధతులను గుర్తించి వారిని ఎస్ సి ఈ ఆర్ టి బెస్ట్ టీచింగ్ ప్రాక్టిసేస్ లో ఎంపిక చేయడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు మరియు సహ ఉపాధ్యాయులు మండల ఉపాధ్యాయులు అభినందించారు.

## వరిధాన్యంకొనుగోలుకేంద్రాన్నిపరిశీలించిన తహసిల్దార్: అల్లం మహేందర్ కుమార్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 24/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మునిసిపల్ పరిధి లోని గండిమాసానిపేట్ వద్ద ఏర్పాటు చేసి న వరిధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆదివా రం తహసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ మండల గిర్దావర్ శ్రీనివాస్ తో కలిసి పరిశీ లించారు కొనుగోలుకేంద్రం వద్దధాన్యం తర లింపుకుఏర్పాటు చేసినలారీలను తూకం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోడింగ్ అన్లోడింగ్ తొందరగాఅయ్యే విధం గా చూడాలని రైతులకు ఇబ్బందులు కలగ కుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సెంటర్ నిర్వాహకులకుసూచించారుఈకార్యక్రమంలో రైతులు సెంటర్ ఇంచార్జ్ ప్రభుదాస్ త దితరులు ఉన్నారు

## అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో ఉండాలి.. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు...



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 24 / అక్షరం న్యూస్

పస్తపూర్ గ్రామంలోని శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో రామకృష్ణ రెడ్డి స్వామి వారి అధ్వర్యంలో రవీందర్ రెడ్డి స్వామి 18వ మహా పడి పూజ సందర్భంగా నిర్వహించిన పడి పూజ కార్యక్రమనికి హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న శాసన సభ్యులు మనిక్ రావు,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,పుర్షోతం రెడ్డి ,రాజ రమేష్ ,అమిత్ కుమార్ ,నాగరాజ్,నరేష్ రెడ్డి, తదితరులు.

గతంలో జహీరాబాద్ అయ్యప్ప స్వామి ఆలయం లో భక్తుల సౌకర్యార్థం,ఆలయ కమిటీ వారి విజ్ఞప్తి మేరకు, రూ.15 లక్షల నిధులను మంజూరు చేసిన మాజి రాష్ట్ర మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు కి %ు% శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు కి ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని స్థానిక ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు..పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నీల రాజేశ్వర్,కమిటీ సభ్యులు ,గురు స్వాములు, స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పాలుగొన్నారు.

## నూతనకల్ గ్రామంలో జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ సుడిగాలి పర్యటన...



ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా

కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది... అడపా అనిల్

ఖమ్మం/తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అడపా అనిల్ అన్నారు.నూతనకల్ గ్రామంలో జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ సుడిగాలి పర్యటన చేశారు. తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో పలు సమస్యలపై వికలాంగుల పెన్షన్, వడ్లు కొనుగోలుపై తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వడ్లకొనుగోలు పై 500 బోనస్, తదితర సమస్యలపై సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన డాక్టర్ దయానంద్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనిల్ వెంట నూతనకల్ గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నల్ల పోచమ్మ ను దర్శించుకున్న జహీరాబాద్ టిఆర్ఎస్ నాయకులు



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 24 / అక్షరం న్యూస్ బోరంచ నల్ల పోచమ్మ అమ్మ వారిని దర్శించుకున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, జహీరాబాద్ మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ ,పట్టణ బిసి సెల్ అధ్యక్షులు రాజా రమేష్, తాజా మాజీ సర్పంచులు చిన్న రెడ్డి,కరుణ్ రాజ్, దిడిగి మాజీ ఉప సర్పంచ్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్, ఈశ్వర్, రవి ,సతీష్, సాయి తదితరులు అనంతరం దిడిగి బిఆర్ఎస్ యువ నాయకులు సుమన్ ముదిరాజ్ మొక్కులో భాగంగా అమ్మ దగ్గర ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి.



జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /24 నవంబర్ /అక్షరం న్యూస్ : విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి ఆలోచనలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేందుకు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం పాల్వంచలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహ ఉపాధ్యాయులు,సిబ్బందికి తగు సూచనలు చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు వేడి నీరును అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వసతి గృహంలో బాలికలకు అందిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారిని దాసరి అనసూయ, ఏఎస్సి డబ్ల్యూ ఓ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పన్ను చెల్లించని వైన్ షాప్ సీజ్




హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 24(అక్షరం న్యూస్):

ఎక్సైజ్ శాఖకు పన్ను చెల్లించకపోవడంతో ఎక్సైజ్ అధికారులు ఆదివారం ఓ వైన్ షాప్ ను మూసేశారు. కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని రేణుక ఎల్లమ్మ వైన్స్ యజమానులు ఎక్సైజ్ శాఖకు సుమారు రూ.14 లక్షల వరకు ఎక్సైజ్ సుంకం చెల్లించవలసి ఉన్నది. సదరు వైన్స్ ప్రారంభం నాటి నుండి ఇప్పటివరకు పన్ను చెల్లించకపోవడంతో సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ చెప్పారు. ఎక్సైజ్ శాఖకు బాకీ పడ్డ మొత్తం పన్ను చెల్లిస్తేనే వైన్స్ తెరవబడుతుందని స్పష్టం చేశారు. ములుకనూరులో 3 వైన్స్ లు ఉండగా రెండు షాపులు సక్రమంగానే పన్నులు చెల్లిస్తున్నారని అన్నారు. విడతల వారీగా చెల్లించవలసిన పన్ను విషయంలో వైన్స్ యాజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సీజ్ చేయవలసి వచ్చిందన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలనీ సిఎంను కోరిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



సిఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించిన కూనంనేని.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 24 నవంబర్ /అక్షరం న్యూస్ : జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేటుగా, ప్రభుత్వానికి, ప్రజలకు వారిదిగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న జర్నలిస్టులకు నిలువనీడలేని పరిస్థితులు నెలకొన్నాయని, వీరుకు గూడు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాధ్యమైనంత త్వరలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరానని, తన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు.

## 7 నెలలుగా పెండింగ్ లోఉన్న గుడ్ల బిల్లులు ఇవ్వాలి.




మార్కెట్ లో గుడ్డు ఖరీదు రూ.7 రూపాయలు.

ప్రభుత్వం ఇస్తున్నది రూ .5 రూపాయలు.

అదనంగా రూ.2 కార్మికులమీద ఆర్థిక భారం.

ఏడు నెలలుగా బిల్లులు లేక వారానికి మూడు గుడ్లు పెట్టేది ఎలా సాధ్యమవుతుంది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /24 నవంబర్ /అక్షరం న్యూస్ : అంగన్వాడి కేంద్రాలకు వేస్తున్న మా దిరిగా స్కూల్లకు కోడిగుడ్లు ప్రభుత్వం సప్లై చేయాలి

తెలంగాణ మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు జి.పద్మ కార్యదర్శి %హా౦%.సుల్తానా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మధ్యాహ్నం పథకం కార్మికుల జిల్లా కమిటీ సమావేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏడు నెలలుగా గుడ్ల బిల్లులు ఇవ్వకుండా వారానికి మూడు గుడ్లు ఎలా పెడతారని పెట్టకపోతే అధికారుల మానేయ్ వేరే వారిని పెడుతం బెదిరించడం సరైనది కాదని 25 సంవత్సరాలు గా పిల్లలకు వంట చేసి పెడుతున్న మేము.మేము పెట్టిన వంట తిన్న పిల్లలు డిగ్రీలు పీజీ చేశారని ఇప్పుడు మీరు పెట్టకపోతే మానేయండి అని చెప్పడం సరైనది కాదని అధికారుల బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు

ప్రభుత్వం కోడిగుడ్లు సప్లై చేస్తే రోజు గుడ్లు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు బిల్లులు జీతాలు సకాలంలో రావు నెలల తరబడి పెండింగ్ ఉండడం వల్ల మధ్యాహ్నం భోజనం కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతూ అప్పుల పాలు అవుతున్నారని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతా ఉంటే మెనూ ఛార్జీలు పెంచరు పైగా రోజుకు రెండు కూరలు రెండు సార్లు బిరియాని పెట్టమని చెప్పడం సరైనది కాదని అన్నారు .పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల కనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని . గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని అందుకు అవసరమైన గ్యాస్ ను ప్రభుత్వమే సరపర చేయా లని మధ్యాహ్నం భోజన కార్మికులకు ప్రభుత్వం ఇస్తా నన్న పది వేల రూపాయలు ఇవ్వాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమ సౌకర్యం కల్పించాలని కాటన్ బట్టలు యూనిఫామ్ గ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమస్యల పరిష్కారం ఈనెల 28 29 తేదీల్లో ఎంఈఓ ఆఫీసులో ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమం లో మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా కోశాధికారి రామలక్ష్మ, జిల్లా కమిటి సభ్యులు వెంకట నరసమ్మ , రాణి,కుమారి,స్వరూప ,క్రాంతి ,నాగ దుర్గ ,శైలజ , నిరోషా,నాగుల దేవి,మంగ తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



తహసిల్దార్: అల్లం మహేందర్ కుమార్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 24/అక్షరం న్యూస్: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకులు తప్పనిసరిగా తమ ఓటు నమోదు చేసుకోవాలని ఎల్లారెడ్డి త హసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ సూ చించారు ఆదివారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 251 247 పో లింగ్ బూత్ లను గిర్ధవర్ శ్రీనివాస్ తో కలి సి పరిశీలించారు ఈ సందర్భంగా నూతన ఓటర్ల దరఖాస్తులపై బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు18 ఏళ్లు నిండిన యువ త ఫారం 6 ద్వారా బూత్ లెవెల్ అధికారు లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు కొత్తగా ఓటర్ నమోదుతో పాటుమార్పులు చేర్పులు సవరణలకు సంబంధించి బిఎ ల్ఓలను సంప్రదించాలని తెలిపారు

## జాతీయ రెజిలింగ్ ఛాంపియన్ లో సత్తా చాటిన మణికొండ వాసి కైలాష్ కిరణ్



- ఘనంగా స్వాగతం తెలిపిన స్థానికులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24 /అక్షరం న్యూస్ : ఉత్తరాఖండ్ లో జరిగిన జాతీయ రెజిలింగ్ చాంపియన్షిప్ 92 కిలోల పోటీలలో మణికొండ క్వార్టర్స్ కు చెందిన కైలాష్ కిరణ్ సత్తా చాటాడు. పోటీల్లో పాల్గొన్న కైలాష్ కిరణ్ సిల్వర్ మెడల్ సాధించి ప్రతిభను చూపాడు. ఈ మేరకు తిరిగి వచ్చిన కైలాష్ కిరణ్ ను అతని తల్లిదండ్రులు సునిల, ప్రభాకర్ లు, బంధు మిత్రుల బృందం స్వాగతించారు. ఈ మేరకు మిఠాయిలు పంచుకుంటూ ఆనందంగా ఆట పాటలతో వీధి పొడుగునా పటాసులు పేల్చుతూ డప్పు వాయిద్యాలతో ఊరేగింపు జరిపి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ యువజన బృందం ఠాకూర్ దీపక్ సింగ్, సాయి కిరణ్, భాను చందర్, బుద్దోల్ బాబు, అందె లక్ష్మణ్ రావు, రాజు, శక్తీమన్, శ్రవణ్, ఆదిత్య, కార్తీక్, చోటులాల్ సింగ్, అనీష్, నరేందర్, మహేష్, జ్ఞానేశ్వర్, భాను, మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పన...

పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేయించిన ఎస్ ఐ రఫీ.

ఖమ్మం జిల్లా/ ఎన్కూర్/ నవంబర్. 24/అక్షరం న్యూస్: పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, ఆహ్లాదక రమైన వాతావరణం కల్పించేందుకు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేయించడం జరిగిందని ఎన్కూర్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ రఫీ పేర్కొన్నారు. కల్లూరు లో విధులు నిర్వహించిన ఎస్ ఐ రఫీ ట్రాన్స్ఫర్ అనంతరం ఎన్కూర్ కు వచ్చిన రఫీ పోలీస్ స్టేషన్ పరిసరాల్లో చెత్తా చెదారం పేరుకుపోవడాన్ని గమనించి వెంటనే దగ్గరుండి పరిసరాలను పరిశుభ్రం చెపించారు. పోలీస్ స్టేషన్ లో చార్జ్ తీసుకున్న వారంలోనే రికార్డులను పరిశీలించి, కేసుల స్థితి గతులు అడిగి తెలుసుకోగా, సిబ్బంది పనితీరు, నమోదయ్యే కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల పనితీరు, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు, నివారణ చర్యల గురించి అడిగి తెలుసుకుని, పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి చెప్పారు.

## మానసిక వికలాంగ పిల్లలకు ఇంటర్ స్కూల్ పోటీ

– పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24 /అక్షరం న్యూస్ : మానసిక వికలాంగుల కోసం ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మానసిక వికలాంగ పిల్లల కోసం ఇంటర్ స్కూల్ పోటీని ఎంజీ పార్క్ అల్కాపూర్ మణికొండలో దాని వ్యవస్థాపకుడు వినోద్ పాశ్వాన్, సహ వ్యవస్థాపకుడు షెలీమ్ అహ్మద్ నేతృత్వంలోని ఫిట్ ఫార్ములా సంస్థ నిర్వహిస్తుంది. క్రీడా కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులకు సర్టిఫికెట్లతో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మెన్ కే.శివసేనారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కే. నరేందర్, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, ఏఎంసి డైరెక్టర్లు లక్ష్మీ శ్రీ, కుమార్, మణికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వహణ అధ్యక్షులు కిరణ్, ముత్యాలు, శ్రీరాములు, బషీర్, గంగాధర్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వే వివరాలు నమోదు చేసుకోని వారి కోసం మణికొండ మున్సిపాలిటీలో అవకాశం

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24 /అక్షరం న్యూస్ : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్ యువజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు సమగ్ర ఇంటింటి సర్వేలో వివరాలు నమోదు చేసుకోకపోతే సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కమిషనర్ ప్రదీప్ కుమార్ సూచించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో నమోదు చేసుకున్న వారి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. వివరాలు నమోదు చేసు కోని వారు కార్యాలయంలో నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలి పారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంనంబర్ 18005997575,9440279049 లో సంప్రదించాలని సూచించారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ ..కౌన్సిలర్ ఉషారాణి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24 /అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులో రాత్రుళ్లు వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో స్ట్రీట్ లైట్లను స్థానిక కౌన్సిలర్ ఉషారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. వార్డులో రాత్రివేళల్లో ప్రజలు ప్రమాదాల భారీన పడుతుండటంతో వీధిదీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మెయిన్ రోడ్డు నుంచి మార్కెట్ యార్డు వరకు స్ట్రీట్ లైట్స్ ఓపెన్ చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్నట్లు వివరించారు. వార్డ్ మహిళలు, వ్యాపారస్తులు, లైన్ మెన్ శ్రీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వే ఆన్ లైన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తాం

– మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24 /అక్షరం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేను ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ వెల్లడించారు. అందులో భాగంగా సేకరించిన వివరాలను ఆన్ లైన్‌లో నమోదును సైతం పటిష్టంగా చేపడుతున్నట్లు వివరించారు. ఈ మేరకు శ్రీదేవి ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్, మణికొండ గార్డెన్స్ కమ్యూనిటీ హాల్ లో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారు. ఈ ప్రక్రియను కమిషనర్ ప్రదీప్ కుమార్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన సర్వేకు సంబంధించిన వివరాలను ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు

– చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24 /అక్షరం న్యూస్ : ప్రజలు రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనతో విసిగిపోయారని, తిరిగి టీడీపీనే ప్రత్యామ్నాయంగా ప్రజలు భావిస్తున్నారని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపల్ మంచిరేవుల గ్రామంలో టీడీపీ నాయకుడు కే.రమేష్ అధ్యక్షతన సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 30 మంది టీడీపీ పార్టీ సభ్యత్వాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేష్‌గౌడ్ సభ్యత్వాలను అందజేశారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనను చూసి ప్రజలు టీడీపీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. టీడీపీ రాష్ట్రంలో ఉమ్మడి రాష్ట్రంలో చేసిన అభివృద్ధే నేటికీ కనిపిస్తుందని తెలిపారు. ప్రజలు తిరిగి టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని వివరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -24(అక్షరం న్యూస్ )

ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో ముస్తాబాద్ మండలం నామపూర్ జడ్పీ హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల కోలాహలంగా మారింది. 2008-2009 సంవత్సరాములో పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. అనంతరం వారికీ విద్యా బోధన చేసిన గురువులను శాలులతో సత్కరించి మెమంటోలు అందజేశారు .

# సామాన్యుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ఎంపీలు





- మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో రెచ్చిపోతున్న ఆర్ఎంపీలు
- ఇష్టం వచ్చినట్లుగా టెస్టులు, రిపోర్టులు
- కమిషన్లు తీసుకొని నచ్చిన ఆసుపత్రికి తరలింపు
- పరిమితికి మించి అపరిమిత వైద్యం
- వైద్య అధికారుల నిర్లక్ష్యంతో ఆర్ ఎంపీలు రెచ్చిపోతున్నారంటూ ఆరోపణలు
- సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తామంటున్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ వాసులు
- పోతన ఇచ్చిన ఇంజక్షన్ కారణంగా నా భార్య నన్ను నా బిడ్డను వదిలి వెళ్ళిపోయింది. : మనోహర్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24 /అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆర్ఎంపీల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. పట్టించుకోవాల్సిన వైద్యాధికారులు అటువైపు చూడకపోవడంతో ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీలు చెలగాటం ఆడుతున్నారు. ఏ పని చేయాలన్నా కమిషన్లకు కక్కుర్తి పడుతూ సామాన్యులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. సర్కిల్ పరిధిలోని ఆర్ఎంపీ డాక్టర్లు నిత్యం ప్రజల ప్రాణాలతో చెడుగుడు ఆడుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వచ్చి రాని వైద్యం చేస్తూ తమకు తోచిన టెస్టులను రాస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. జ్వరం, విరేచనాలు, జలుబు, చలి ఇలా ఎలాంటి అనారోగ్యానికి గురైనా ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను నమ్మకుండా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. అందులో ఆర్ఎంపి డాక్టర్ల వద్దకు వెళ్లి ఘోరంగా మోసపోతున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఆ టెస్టులు, ఈ టెస్టులు చేయాలంటూ వేలకు వేలు డబ్బులను ఖర్చు పెట్టిస్తున్నారు. తీరా వచ్చిన రిపోర్టుల ఆధారంగా వైద్యాన్ని చేస్తారా అంటే అదీ అనుమానమే. ఇక వచ్చిన రోగిని ఇక్కడ సరిపడా వైద్య సామాగ్రి లేవని తెలిపి మరో ఆసుపత్రికి పంపుతానని, అక్కడ వైద్యం బాగా అందుతుందని రోగులను సముదాయించి పంపుతున్నారు. రోగిని పంపిన సదరు ఆర్ఎంపీలు ఆ ఆసుపత్రిలో నిర్వాహకులతో సుమారు 40 శాతం కమిషన్లను తీసుకుంటున్ననట్లు సమాచారం. ఇంత మెడికల్ మాఫియా కొనసాగుతున్నా రంగారెడ్డి జిల్లా వైద్య అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. మెడికల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సింది పోయి పర్యవేక్షణ లేకుండానే ముగించేస్తున్నారు. దీంతో ఆర్ఎంపీలను అడిగే నాధుడే లేకుండా పోయారు. ప్రధానంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లో ఆర్ఎంపి డాక్టర్లు పేట్రేగి పోతున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. ఇటీవల బాబుల్ రెడ్డి నగర్ లో ఓ వ్యక్తి అనారోగ్యంతో ఆర్ఎంపి డాక్టర్ను ఆశ్రయించాడు. వచ్చి రాని వైద్యంతో ఆ ఆర్ఎంపి రోగికి ఓ ఇంజక్షన్ ఇచ్చాడు. దీంతో ఆ రోగి ఆరోగ్యం మరింత క్షీణించడంతో గత్యంతరం లేక నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి వెళ్ళాడు. సుమారు నెలరోజుల పాటు ఉస్మానియా ఆసుపత్రిలోనే వైద్యం పొందినట్లు సమాచారం సామాన్య మానవులతో ఆర్ఎంపీలు అడ్డగోలు వైద్యం దులుపుకుంటున్నారు. ఇకనైనా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో జిల్లా వైద్య అధికారులు దృష్టిని సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్ఎంపీలు పరిమిత వైద్యమే చేయాలి..?

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆర్ఎంపి డాక్టర్లు వ్యవహరిస్తున్న తీరు ఆందోళనను కలిగిస్తుంది. వచ్చిరాని వైద్యం చేస్తుండడంతో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఇంత జరుగుతున్న అధికారులు ఎవరూ స్పందించడం లేదు. అయితే ఆర్ఎంపి డాక్టర్లకు సైతం పరిమిత వైద్యం చేయాల్సి ఉంటుంది. ప్రధానంగా ఏ రోగి వచ్చినా శాస్త్ర చికిత్స చేసి తగిన చికిత్సను అందించాల్సి ఉంటుంది. కానీ ఆర్ఎంపీ డాక్టర్లు అంతా తామే అన్న చందంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికైనా మెడికల్ అధికారులు ఆర్ఎంపీ డాక్టర్ల ఆగడాలను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వైద్యాధికారులకు, ఆర్ఎంపీలకు మధ్య ఒప్పందాలా..?

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆర్ఎంపీ డాక్టర్ల ఆగడాలు రోజురోజుకీ చేయి దాటిపోతున్నాయి. వారు చేస్తున్న వైద్యానికి సామాన్య ప్రజలు విలవిలలాడుతున్నారని స్థానికంగా చర్చ జరుగుతుంది. అయితే ఆర్ఎంపి డాక్టర్లు ఇంతలా రెచ్చిపోవడానికి కారణం వారికి జిల్లా వైద్య అధికారుల సహకారం ఉండడమే అంటూ స్థానికంగా చర్చ కొనసాగుతుంది. ఆర్ఎంపి డాక్టర్లకు వైద్య అధికారుల సహకారం లేనిదే అంతా ధైర్యంగా ప్రజలను ఎలా ఇబ్బందులకు గురిచేస్తారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆర్ఎంపి డాక్టర్లు అరెస్ట్ చేస్తున్న అరకొర వైద్యానికి ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురై తిరిగి ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇదంతా ఆర్ఎంపీలకు మెడికల్ అధికారులు ఇస్తున్న అలుసు అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆర్ఎంపి డాక్టర్లపై ఫిర్యాదు చేస్తామని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ వాసులు హెచ్చరిస్తున్నారు.

పోతన్న ఇచ్చిన ఇంజక్షన్ తో తీవ్ర అనారోగ్యానికి గురయ్యా – బాధితుడు మనోహర్

ఆర్ఎంపీ డాక్టర్ పోతన్న ఇచ్చిన ఇంజక్షన్ కారణంగా నా ఆరోగ్యం తీవ్ర అనారోగ్యానికి గురైందని బాధితులు మనోహర్ తెలిపారు. బాబుల్ రెడ్డి నగర్ లో ఆర్ఎంపీ డాక్టర్ గా వైద్యం నిర్వహిస్తున్న పోతున్న డాక్టర్ వద్ద 2016 లో ఆరోగ్యం బాగోలేదని పోతన డాక్టర్ దగ్గరకు వెళ్లగా ఇంజక్షన్ ఇచ్చిన రెండు గంటలకు తర్వాత కాళ్లు చేతులు పని చేయలేవని కుటుంబ సభ్యులు సిటీలో ఉన్న కేర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నెలరోజులు చికిత్స తీసుకున్నట్టు తెలిపారు. సుమారు రూ.8 లక్షల వరకు ఖర్చుయిందని బాధితుడు మనోహర్ తెలిపారు. నాలుగు సంవత్సరాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నానని మనోహర్ తెలిపాడు. పోతన ఇచ్చిన ఇంజక్షన్ కారణంగా నన్ను నా బిడ్డ, నా భార్య వదిలేసి వెళ్ళిపోయిందని చెప్పి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఇప్పటికీ కూడా ప్రతి నెల హాస్పిటల్ కు వెళ్లి సెలైన్ ఎక్కించుకోకపోతే పనిచేయలేకపోతున్నానని వాపోయాడు. స్థానికంగా ఉన్న కొంత మంది పెద్దమనుషుల వద్దకు నాకు న్యాయం చేయమని కోరగా ఆలస్యం అయ్యింది. తర్వాత మాట్లాడుదాం అంటూ ఇక్కడి నుంచి వెళ్లి పోవాలని వారు తెలిపారు. నాకు న్యాయం చేయాలంటూ వేడుకున్నాడు.

## ప్రజల సమస్యలపై బీఆర్ ఎస్ తరపున నిరంతర పోరు

– బీఆర్ ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24 /అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ ఎస్ పార్టీతరపున కష్టపడి పని చేస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ తరపున మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. బీఆర్ ఎస్ పార్టీ నాయకులు బుద్ధోలు బాబు, మాల్యాద్రి నాయుడు, అందె లక్ష్మణ్ రావుల ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ విధానసభలో దినదినాభివృద్ధి చెందుతున్న ప్రసిద్ధిగాంచిన మణికొండ కౌన్సిల్ పరిధిలోని జనాభాకు అనుకూలంగా రహదారుల నిర్వహణ లేదని ఉదయం, సాయంత్రం వేళల్లో పైప్ లైన్ రోడ్డు పూర్తిగా వాహనాలతో అష్ట దిగ్బంధం కావడం వలన వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. హుడా కాలనీ శ్రీజ కూడలిలో, సెక్రటేరియట్ కాలనీ రేణుకా ఎల్లమ్మ మందిరం నుండి లాలమ్మ గార్డెన్ దిలీప్ సూపర్ మార్కెట్ కూడలి వరకూ రహదారి పరిస్థితి అతి దుర్భరంగా తయారయ్యిందని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందువలన వాగులై పారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ బీఆర్ ఎస్ ముత్తంగి లక్ష్మయ్య, యాలల కిరణ్, హరి, శ్రీనివాసా చారి, బీట్లగో రాజు, కిరణ్, శ్రీనివాస్, రాములుతో పాటు స్థానికులు నిరసనను వ్యక్తం చేశారన్నారు. ప్రజా సంక్షేమం దృష్ట్యా ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేలుకొని అధ్వన్నంగా ఉన్న రహదారులను బాగు చేస్తు డ్రైనేజీ వ్యవస్థను సరి చేస్తే స్థానిక ప్రజలకు, వాహన చోదకులకు, బాటసారులకు మేలు చేసిన వారౌతారన్నారు. అట్లాగే ట్రాఫిక్ నియంత్రణకు సరియగు ఏర్పాట్లు చేయాలని పోలీస్ యంత్రాంగం పూనుకోవాలని డిమాండ్ చేశారు. వైన్ షాప్ ను వెంటనే అక్కడినుండి తరలించాలని కోరారు.

## సైనిక్ స్కూల్ లో ఘనంగా ఎన్సీసీ దినోత్సవం

చొప్పదండి/కరీంనగర్,నవంబర్24( అక్షరం న్యూస్ )

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల రుక్మాపూర్ లో ఆదివారం రోజున ఎన్సీసీ దినోత్సవం నిర్వహించారుఈ కార్యక్రమంలో సైనిక్ స్కూల్ డైరెక్టర్ కేసీ రావు, ప్రిన్సిపల్ శ్రీ కాళహస్తి లు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎన్సీసీ ద్వారా దేశభక్తి, క్రమశిక్షణ అలపడుతుందని, స్వచ్ఛందంగా సేవ చేసే అవకాశం లభిస్తుందని అన్నారు.ఎన్సీసీ కేర్ టేకర్ చిరంజీవి కేడేట్స్ కి అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ రాజు జేవీపీ సుధాకర్ రెడ్డి, లైబ్రేరియన్, నాగమణి, శ్రీధర్, సతీష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## రాగంపేట ఎస్సారెస్పీ కాలువలో కుళ్ళిన మృతదేహం లభ్యం

చొప్పదండి/ కరీంనగర్,నవంబర్ 24(అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం లోని రాగంపేట కెనాల్ దగ్గర లష్కర్ గా పనిచేస్తున్నటువంటి కనకయ్య మొదటగా ఎస్సారెస్పీ కాలువలో ఉన్న శవాన్ని చూసి గుర్తించి రాగంపేట పంచాయతీ సెక్రటరీ అనిల్ కి తెలుపగా,అనిల్ వచ్చి శవాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు రాగంపేట కాల్వలో దొరికిన శవం తాలూకు వివరాలు చెబుతూ శవం పూర్తిగా కూలిపోయి ఉన్నదని, ముఖం మొత్తం అస్థిపంజరం లాగా అయినందున గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నదని, మృతుని వయసు 40 నుంచి 50 మధ్యలో ఉంటుందని, ఒంటిపైన నలుపు రంగు కుట్టించబడిన ప్యాంటు ఉన్నదని,ఎవరైనా గుర్తిస్తే చొప్పదండి పోలీస్ స్టేషన్ కి వచ్చి వివరాలు తెలుపగలరని చొప్పదండి పోలీసులు తెలిపారు.

## సిరిసిల్లలో లబ్ధిదారుకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

-36 వ వార్డులో పంపిణీ చేసిన కౌన్సిలర్ కల్లూరి రాజు

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాఫర్/ నవంబర్ 24 (అక్షరం న్యూస్): సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సిరిసిల్ల పట్టణం 36 వ వార్డు ప్రగతినగర్ కు చెందిన అన్నల్దాస్ లక్ష్మీపతికి 25వేల 500 రూపాయల చెక్కును సిరిసిల్ల పట్టణం 36 వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కల్లూరి రాజు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక వరం లాంటిదని, పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారు అన్నల్దాస్ లక్ష్మీపతి మాట్లాడుతూ చెక్కు మంజూరైనందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు చెక్కు మంజూరికి కృషి చేసిన కౌన్సిలర్ కల్లూరి రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, ఎర్రం శంకర్ గురు స్వామి, ఎర్రం మల్లయ్య స్వామి, అయిలి ప్రవీణ్ స్వామి, నెల్లుట్ల కనకయ్య స్వామి, నంగునూరి శ్రీను స్వామి, మనోహర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు పూలే

సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి

ఘనంగా పూలె విగ్రహాల ఆవిష్కరణ

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -24(అక్షరం న్యూస్ )

విద్యా రంగానికి పెద్దపీట వేసిన సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడుచుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామం రైస్ మిల్ చౌరస్తా వద్ద నామపూర్ ముదిరాజ్ ఆదర్శ సంఘము ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన సావిత్రి బాయి పూలె జ్యోతి రావు పూలె విగ్రహాల ను ముదిరాజ్ సంఘ సభ్యులు రాష్ట్ర, జిల్లా, మండల నాయకుల తో కలిసి ఆవిష్కరించారు.. ముందుగా గ్రామంలో ముదిరాజ్ లు ర్యాలీ తీశారు అనంతరంవిగ్రహ ఆవిష్కరణ లో భాగంగా కొబ్బరి కాయ లు కొట్టారు. శిలపలక ము ఆవిష్కరణ చేశారు. అనంతరం ముదిరాజ్ సంఘము నాయకులు ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చేసి విగ్రహలను ఆవిష్కరణచేశారు అనంతరం గొడుగు శంకర్ అధ్యక్షతన సభ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ముదిరాజ్ రాష్ట్ర, జిల్లా నాయకులు ముదిరాజ్ మాట్లాడు తు సత్యం సమానత్వం అన్న సూత్రాల ఆధారంగా నూతన సమాజాన్ని ఏర్పాటు చేయడానికి సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను జ్యోతిబాపూలే స్థాపించారని అన్నారు. అనంతరం కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఇద్దరినీ మహాత్ములు అంటారని ఒకరు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మహాత్మా గాంధీ అని, రెండవ మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు తన పరిధిలో ముదిరాజ్ కులస్తులు తీసుకొచ్చిన జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహానికి అధికారులతో మాట్లాడి కేటాయిస్తామని తన పరిధిలో నామినేటెడ్ సామాజిక వర్గానికి ఇస్తామని తన పుట్టిన ఊరిలో గొడుగు శంకర్ విగ్రహల ఆవిష్కరణకు రమ్మనడం నా అదృష్టం భావిస్తున్నామన్నారు.. అనంతరం విగ్రహ ధాత ఐనా నిమ్మల కృష్ణ, స్థల దాత కొండంకొండల్ రెడ్డి లను శాలువా లతో సత్కారించారు వచ్చిన వారిని మెమెంటో ఇచ్చి సత్కరించారు.అనంతరం సామూహిక భోజనం చేశారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు గొడుగు శంకర్ ముఖ్య అతిథి కేకే మహేందర్ రెడ్డి రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జగన్మోహన్ రాష్ట్ర బీసీ సంఘం అధికార ప్రతినిధి పర్శ హనుమండ్లుముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609